ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
జాతి వారికి మీడియా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 23 మే 2026 | Saturday 23 May 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 55 | Vol.No 28 Issue No .55 | www.visionandhra.in

## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

- వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్



హైదరాబాద్,మే22 :కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం

మిగతా2లో..

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ

హైదరాబాద్,మే22 :తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు

మిగతా2లో..

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,మే22 : రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్

మిగతా2లో..

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం



- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే22 : సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,ఫైనాన్స్ – ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78





శాతం క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను

మిగతా2లో..

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్,మే22 :డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్సిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్

మిగతా2లో..

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన





హైదరాబాద్,మే22 : తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే

మిగతా2లో..

## అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,మే22 : రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప

మిగతా2లో..

# 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

- అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
- అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్,మే22 :నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ఎ÷–లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి

మిగతా2లో..

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

- భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్





హైదరాబాద్,మే22 : కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి

మిగతా2లో..

## మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్,
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి






హైదరాబాద్,మే22 : మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి

మిగతా2లో..

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక



హైదరాబాద్,మే22 : బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస

మిగతా2లో..

## 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ

- అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటి సిఎం



అమరావతి,మే22 :అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని

మిగతా2లో..

## ఆస్కార్ స్థాయి నటుడు జగన్

- తల్లిని, చెల్లిని గెంటేసిన మహానుభావుడు
- రాజకీయం కోసం కుట్రలు, నాటకాలు అలవాటు
- మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు



అమరావతి,మే22 : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి

మిగతా2లో..

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# వ్యవసాయం ఈజీ..ధాన్యం అమ్మడం కష్టం

తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలుపు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు.

ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి.

హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

## గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఏ.ఈ. కి వినతి పత్రం



శేరిలింగంపల్లి. మే 22 : (విజన్ ఆంధ్ర) : నడిగడ్డ తండాలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం గిరిజన సంక్షేమ సంఘం, నాయకులు ఏ.ఈ. కీ మా తండాలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు చాలా వరకు శిథిలావస్థకు చేరి వంగిపోయి ఉన్నాయి. వర్షాకాలంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటి స్థానంలో వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలనీ . అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు నివాస గృహాల లోపల ఉన్నాయి. దీనివల్ల ఇంటి నిర్మాణాలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది . ఆ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన, లైన్‌లోకి మార్చాలని మా తండాలో కొన్ని ఇండ్లకు ఇప్పటికీ విద్యుత్ మీటర్లు లేవు. అర్హులైన వారికి వెంటనే కొత్త మీటర్లు మంజూరు చేసి ఇంటికి ఇంటికి విద్యుత్ సరఫరా కల్పించాలని స్వయంగా పరిశీలించి, మా తండాలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరక వారు సానుకూలంగా స్పందించి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, అధ్యక్షులు యం రెడ్యానాయక్,కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, ఉపాధ్యక్షులు నాయిని రత్నకుమార్,సభ్యులు కాట్రావత్ శంకర్ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 22,(విజన్ ఆంధ్ర); శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**- ఇంచార్జి డి వై ఎస్ ఓ రామలింగేశ్వర గౌడ్**



గద్వాల మే 22 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తేనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో శుక్రవారం గద్వాలలోని సోమనాద్రి మైదానంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అధికారులతో పాటు యువత పాల్గొని మైదానం పరిసరాల్లో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డివైఎస్ఓ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకుంటే దోమలు వ్యాపించి వివిధ రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వాతావరణంలో కాలుష్యాన్ని నివారించేందుకు యువత తమ వంతుగా పరిసరాలను శుభ్రం చేయడం, మొక్కలను నాటి సంరక్షించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేష్మ ఇలియాజ్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్ అహమ్మద్, విశ్రాంత పిడి ప్రభాకర్, విజయ్ కుమార్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# వివక్షకు వ్యతిరేకంగా భాగ్యరెడ్డి వర్మ పోరాటం

**- అదనపు కలెక్టర్ మధుమోహన్**

గద్వాల మే 22 (విజన్ ఆంధ్ర) : అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా భాగ్యరెడ్డి వర్మ పోరాటం చేశారని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. శుక్రవారం దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద ఆయన చిత్రపటానికి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మధుమోహన్ మాట్లాడుతూ మహనీయుల జీవితం నుంచి స్ఫూర్తి పొందడానికి, వారు సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఏటా భాగ్యరెడ్డి వర్మ లాంటి గొప్ప వారి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. మనదేశంలో కులవివక్షను ఎదుర్కొని గొప్ప స్థాయికి



చేరుకున్న మహనీయులు ఎందరో ఉన్నారని, వారిలో భాగ్యరెడ్డి వర్మ ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, సర్వే ఏడి నూకరాజు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెలలు గడిచినా మొక్కజొన్న రైతులకు చెల్లింపులు లేవు..?

**- సహకార సంఘం కొనుగోలు చేసిన మొక్కజొన్న డబ్బులు జమ కాక రైతుల ఆవేదన..?**

**- అప్పులు, కుటుంబ ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతుల వాపో...?**



టేకులపల్లి మే 22 (విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలం రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను ది ప్రాథమిక వ్యవసాయ సహకార పరిపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించి రెండు నెలలు దాటిపోయినా ఇప్పటివరకు తమ ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందనే నమ్మకంతో ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి అప్పగించిన రైతులు ఇప్పుడు డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండలంలోని పలువురు రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం తూకం వేయించి, రికార్డులు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలకు అప్పగించినట్లు తెలిపారు. అయితే కొనుగోలు ప్రక్రియ పూర్తై నెలలు గడుస్తున్నా చెల్లింపులు మాత్రం జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, ఎరువుల బిల్లులు, కుటుంబ ఖర్చులు, పిల్లల చదువుల కోసం ఈ డబ్బులపైనే ఆధారపడి ఉన్నామని రైతులు పేర్కొన్నారు. కొంతమంది రైతులు పంట సాగు కోసం అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకున్నామని, ఇప్పుడు చెల్లింపులు రాక అప్పుదారుల ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతోందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్‌లో నమోదు అయినప్పటికీ చెల్లింపులు ఎందుకు నిలిచిపోయాయో అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కార్యాలయాలకు వెళ్లినా త్వరలో వస్తాయి,ప్రాసెస్‌లో ఉన్నాయి అనే సమాధానాలే వస్తున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలంటే వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

**రైతు ఆవేదన.**



మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాలకు అప్పగించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు మా ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు కూడా భారంగా మారాయి. సకాలంలో రైతులకు చెల్లింపులు అందేలా అధికారులు వెంటనే స్పందించి మా అకౌంట్లలో పైసలు జమ చేయాలి" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుక

**సమిష్టి కృషితో సత్వర ప్రగతి సాధిద్దామని ఎమ్మెల్యేల పిలుపు**

**స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు విధులు, అధికారాలపై కలెక్టర్ దిశానిర్దేశం**




నిజామాబాద్, మే 22 :( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జయజయహే తెలంగాణా గేయాలాపనతో సమావేశానికి శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తమతమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి నివేదిక చదివి వినిపించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, రైతు బీమా, సన్నాలకు బోనస్ చెల్లింపు, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాల అమలు వల్ల జిల్లాలో ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలను వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ నుండి ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న అల్పాహారం పథకం, ఇంటర్మీడియట్ కాలేజీలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గడిచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రగతి, ఇకముందు చేపట్టబోయే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ పాలనలో వారిని భాగస్వాములు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. 99 రోజుల స్పష్టమైన కార్యాచరణతో గ్రామ స్థాయి నుండి, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు సమావేశాలు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, ప్రజలను భాగస్వాములను చేసి సమిష్టిగా కృషి చేసినప్పుడే సత్వర ప్రగతి సాధ్యపడుతుందని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంట మార్పిడి దిశగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పంటల సాగులో క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని, తద్వారా ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించినవారు అవుతారని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే తపనతో మొదటి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని, త్వరలోనే రెండవ విడతగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని, నిబంధనలను సైతం సడలించడం జరిగిందని వివరించారు.

రైతులను ఆదుకోవాలనే కృత నిశ్చయంతో కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసి వరి ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సేకరించడం జరిగిందని గుర్తు చేశారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా జిల్లాలో అధికార యంత్రాంగం 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, చక్కటి సమన్వయం, సమిష్టి కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అభినందించారు. రైతులు కూడా సంప్రదాయ వరి సాగుకు బదులు అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కృషి జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికి చేరినప్పుడే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని, ఈ దిశగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ నగరంలో అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు విషయంలోనూ అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ప్రత్యేకించి మహిళా సర్పంచ్ లు, కార్పొరేటర్ లు, కౌన్సిలర్లు సమర్థవంతంగా పని చేస్తూ, తమకు లభించిన అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ సభ్యుల జోక్యానికి తావులేకుండా చూసుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే పనులను చేపట్టి, సకాలంలో అవి పూర్తయ్యేలా చొరవ చూపాలని, నిధులను పూర్తి స్థాయిలో సక్రమంగా వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు, రేషన్ కార్డులు, బీమా పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు.

నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డిప్యూటి మేయర్ సల్మా తహ సీన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అమలు

**- ప్రగతి ప్రణాళికల రూపకల్పనకే 99 రోజుల కార్యక్రమం**

**- అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఎస్పీ శ్రీనివాసరావు**

గద్వాల మే 22 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఇప్పటివరకు పలు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల గురించి శుక్రవారం గద్వాలలోని బృందావన్ గార్డెన్ లో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతాన్ని ఆలపించిన అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతి నిధులు క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడమే కాక ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన, త్వరలో అమలు చేయబోయే వివిధ సంక్షేమ పథకాల, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నామని, పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఒక ప్రణాళికతో ముందుకెళ్తే మంచి ఫలితాలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 99 రోజులపాటు వివిధ శాఖల కార్యక్రమాలపై వారోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, పరిశుభ్రత పనులు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ 99 రోజుల షెడ్యూల్ అనంతరం కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిని కొనసాగించడం



జరుగుతుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు మూడు నెలలకు పైగా సుదీర్ఘంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలోనూ అరైవ్, అలైవ్ వారోత్సవాల్లో ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించామన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది మరణించడమే కాక క్షతగాత్రులుగా మారుతున్నారని వాహనదారులు సురక్షిత ప్రయాణం చేసి క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే లక్ష్యంతో అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. యువత డ్రగ్స్ కు బానిసలు కారదనే ఉద్దేశంతో ప్రభుత్వం యువతకు అవగాహన కల్పించడమే కాక డ్రగ్స్ సమాచారం అందించే వారికి ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. విద్య, వైద్యం, తదితర శాఖల కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించారన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు ఈ కార్యక్రమం సువర్ణావకాశంగా పేర్కొంటూ, ప్రభుత్వ పథకాలపై, కార్యక్రమాలపై వారికి కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 10 అంశాలను ప్రధానంగా తీసుకొని 99 రోజులపాటు పలు శాఖలకు సంబంధించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలతో పాటు త్వరలో ఓనూతనంగా అమలు చేయబోయే ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం, జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం వంటి పథకాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాక సన్న రకం వరికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా చారిత్రాత్మక, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడంలోనూ సర్పంచులు కీలకపాత్ర పోషించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పీపీటీ ద్వారా ప్రదర్శించారు. అంతకు ముందు బాల భవన్ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివిధ గీతాలను ఆలపించారు. అనంతరం పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ముఖ్య అతిథులు సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల మునిసిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణానందాన్ని అందించిన జానపద పాటలు, సంగీత వాయిద్య విన్యాసం





హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ల విశ్వనాథ్ ) : "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవం కళాభిమానులను విశేషంగా అలరిస్తోంది, ఆకట్టుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి నేతృత్వంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతి వైభవంలో భాగంగా రవీంద్ర భారతి "పాల్కురికి సోమన్న మూల" వేదికపై నిర్వహిస్తున్న ఈ కళా మహోత్సవంలో బుధవారంనాడు జానపద గాయకులు మమతా రమేష్, రామ్ , అనుష, నాగరాజు పాడిన జానపద గేయాలు అందర్నీ ఉత్సాహంగా హుషారెకించాయి. అనంతరం జ్యోతి శర్మ, దేవిక శర్మ ఆలపించిన హిందీ భజన గీతాలు అందరినీ భక్తి పారవశ్యంతో ముంచెత్తినాయి. అలాగే గురువారంనాడు ఏర్పాటు చేసిన సంగీత వాయిద్య విన్యాసంలో దప్పుపై అనిల్ కుమార్, తబ్లా పై రవికుమార్ అందరి హృదయాలను దోచుకున్నారు. అనంతరం ప్రముఖ సితార్ గురువు నవీన్ కుమార్ శిష్యులచే సితార్ వాద్య సంగీతం కార్యక్రమంలో నయన్ కుమార్, సంగీత్ కుమర్లు అద్భుతమైన భీంపలాస్, భైరవ్ రాగాలను వినిపించి ప్రేక్షకులను అలరించారు.

## వీధి ఆహార విక్రయతల కోసం శిక్షణా కార్యక్రమం

**- జోనల్ కమిషనర్ అమిత్ ఐఏఎస్**



శేరిలింగంపల్లి .మే 22 : (విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ .అదనపు కమిషనర్ సుభద్రదేవి మరియు సేరిలింగంపల్లి జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం, 2006 నిబంధనల ప్రకారం వీధి ఆహార విక్రేతల కోసం ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమం ద్వారా ఆహార భద్రత, పరిశుభ్రత మరియు సురక్షిత ఆహార నిర్వహణ పద్ధతులపై వీధి ఆహార విక్రేతలకు అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది విక్రేతలు పాల్గొని ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. పాల్గొన్న వారికి హైజీన్ కిట్లు పంపిణీ చేయబడినవి. సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెస్లే ఇండియా మరియు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించారు.

## కలెక్టరేట్ లో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు





నిజామాబాద్, మే 22 :( విజన్ ఆంధ్ర ) దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి పూలమాల వేసి నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం








నిజామాబాద్, మే 22 :( విజన్ ఆంధ్ర ) తలసేమియా పేషంట్ల కోసం ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించగా, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు, అసోసియేషన్ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా రోగులను ఆదుకోవాలనే తపనతో రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి బి.గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, కలెక్టరేట్ ఎ.ఓ ప్రశాంత్ కుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంకల్పానికనుగుణంగా అధికారులు పని చేయాలి

**- అర్బన్ పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...**

**- ప్రగతి ప్రణాళిక జిల్లా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**



నిజామాబాద్ మే22:( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు అర్బన్ విషయంలో ప్రతి పథకంపై దృష్టి సారించాలని సూచించారు. నివేదికలు ఇస్తున్నారు కానీ 99 రోజుల్లో ఏం చేశారో చెప్పలేదన్నారు. ప్రతి శాఖ నివేదికలు ఒకలా ఉంటే క్షేత్రస్థాయిలో ప్రగతి మరోలా ఉంటుందన్నారు. నిజామాబాద్ అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా నూతన బస్టాండ్ నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కేటాయింపు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇలా అనేకం ఉన్నాయన్నారు. ముఖ్యంగా యూజీడీ వర్క్ నత్తనడకనకొనసాగుతుందన్నారు. జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో జరుగుతున్నంత వేగంగా అర్బన్ లో పథకాలు అందడం లేదన్నారు.

# వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2026 ఘనంగా ప్రారంభం

హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 22 ( విజన్ ఆంధ్ర ) : బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( బ్యాట్)కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (డబ్ల్యుడిబిఎ) 2026 మే 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు "బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్–2026" ను కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించ బడును అని వైస్ ప్రెసిడెంట్ బ్యాట్, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ మరియు కిట్స్ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పింగిలి. రమేష్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు కార్యక్రమంని ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బ్యాడ్మింటన్ ఒక చైతన్యవంతమైన మరియు ఆరోగ్య ప్రమోటింగ్ క్రీడ అని దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. బ్యాడ్మింటన్ అత్యంత ప్రేరణాత్మకమైన మరియు ఉత్సాహభరితమైన ఆట అని, దీని నియమాలు సరళంగా మరియు సులభంగా పాటించగలిగేలా ఉండటం వల్ల ఇది విద్యార్థులకు, యువతకు కూడా అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆటలు మరియు క్రీడలను విద్యాభ్యాసంలో వ్యూహాత్మకంగా అనుసంధానించినప్పుడు, అవి విద్యార్థుల విద్యా ప్రయాణంలో వారికి గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన ఇంకా వ్యాఖ్యానించారు. అవి అభ్యసన



సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి, ఏకాగ్రతను పెంచుతాయి, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయి మరియు బలమైన సాధనా స్ఫూర్తిని నిర్మిస్తాయి, అంతిమంగా మెరుగైన విద్యా పనితీరుకు దోహదపడతాయి. ఆటలు మరియు క్రీడలు వినోదాన్ని అందిస్తాయి మరియు అన్వేషించడానికి ఆకర్షణీయమైన మార్గాన్ని అందిస్తాయి, అని ఆయన సగర్వంగా తెలిపి ముగించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ బిఎటి, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కిట్స్ వరంగల్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్–2026 లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులని అభినందించారు. ఈ మూడు రోజుల పాటు సింగిల్స్, డబుల్స్ మరియు మిక్స్డ్ డబుల్స్ ఈవెంట్లలో 245 జట్లు పాల్గొన్నా రు అని, టోర్నమెంట్ విజేతలు తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో జరగనున్న రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళల కోసం అండర్–11, అండర్–13, అండర్–15, అండర్–17, అండర్–19 మరియు సీనియర్స్ విభాగాలలో పోటీలు జరుగుతాయి. హనుమకొండ, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి మరియు ములుగు జిల్లాలతో కూడిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఈ టోర్నమెంట్‌లో మొత్తం 300 మంది క్రీడాకారులు చురుకుగా పాల్గొన్నారు అని సగర్వంగా తెలిపారు. ఈ ప్రారంభోత్స వ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్ అధ్యక్షవ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ టోర్నమెంట్లలో పతకాలు సాధించడం ద్వారా పేరు మరియు కీర్తిని సంపాదించినందుకు వరంగల్ బ్యాడ్మింటన్ ఆటగాళ్లను ఆయన ప్రశంసించారు. ప్రస్తుత విద్యావ్యవస్థకు ఆటలు మరియు క్రీడలు నేటి అవసరం మరియు ఇది ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి దారితీస్తోంది. ఒత్తిడిని నిర్మూలిస్తాయి మరియు కొత్త సాంకేతిక భావనలను నేర్చుకోవడానికి ప్రతి క్రీడాకారునికి పోరాట పటిమ తప్పనిసరి అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ కోశాధికారి డి.నాగకిషన్, డబ్ల్యుడిబిఎ వైస్ ప్రెసిడెంట్, డా.ఎన్.మోహన్ రావు, కిట్స్ వరంగల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జీ కిషోర్, రెఫరీ కిషోర్, మ్యాచ్ కంట్రోల్ భాస్కర్, డా. శ్రీధర్, శ్యామ్, జి. కిషోర్, భాస్కర్, ఎం. శైలజ, రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, డబ్ల్యుడిబిఎ సభ్యులు, 300 మంది క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యపు కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ)టీ.వినోద్ కుమార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 22 (విజన్ ఆంధ్ర)ధాన్యపు కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్అ కుమార్ ఆదేశించారు. శు క్రవారం ఆయన పాన్గల్ మండలంలోని దవాజీపల్లి, పాన్గల్ ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు తీరును, ధాన్యం నిల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు, నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్ష సూచనలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వీలైనంత వేగంగా



సేకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో, త్వరగా బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి వీలుగా తగినన్ని లారీలు, వాహనాలను అందుబాటులో ఉంచాలని వాహన కాంట్రాక్టర్లను ఆదేశించారు. రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని హెచ్చరించారు. అనంతరం, సేకరించిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు



వీలుగా వనపర్తి పరిధిలోని బసవేశ్వర రైస్ మిల్, మహాలక్ష్మి రైస్ మిల్‌తో పాటు వివిధ ప్రాంతాలను ఆయన సందర్శించారు. మిల్లుల్లో ధాన్యం దించుకోవడానికి ఉన్న వసతులను, నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించి, వేగంగా దించుకోవాలని, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లుల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాధ్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"తో జిల్లా అభివృద్ధికి బాటలు

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా, మే 22,(విజన్ ఆంధ్ర); శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, విద్య, వైద్యం, 'అరైవ్ అలైవ్', రైతు వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్లు దత్తాద్రి, అంకం మౌనిక, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ఉద్భవించిన పార్టీ టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన)


**- షాద్ నగర్ గడ్డపై ఘనంగా జెండా పండుగ ప్రారంభం**

**- నెల రోజుల పాటు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు**

**- రాబోయే రోజుల్లో కవితమ్మ సీఎం కావడం ఖాయం: నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ**

**- ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అబ్జర్వర్ శ్రీనివాసరావు, నేత విష్ణుమూర్తి**

రంగారెడ్డి బ్యూరో, మే 22(విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, ప్రజల కోసమే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఉద్భవించిందని ఆ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ అన్నారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు.. మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న జెండా పండుగ కార్యక్రమాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన టీఆర్ఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ తాండ్ర శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ ఇంచార్జ్ విష్ణుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీమల రమేష్ కురుమ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రస్తుతం మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పును తీసుకువచ్చే సత్తా కేవలం కల్వకుంట్ల కవితకే సాధ్యమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో కొత్త తరానికి, సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పిస్తున్న కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయే రోజుల్లో ఆమె తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు కోట్లాది రూపాయలు ఉంటేనే ఎమ్మెల్యేగా పోటీ చేసే దుర్భర పరిస్థితి రాజకీయాల్లో నెలకొందని, కానీ కవిత మాత్రం నవతరానికి, యువతకు పెద్దపీట వేస్తూ ఆదర్శంగా



నిలిచారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నదే కవిత ఆశయమని రమేష్ పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు 42 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా ఆమె పోరాడుతున్నారన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడాన్ని జీర్ణించుకోలేని శక్తులకు కనువింపు కలిగేలా.. జయలలిత, మాయావతి, మమతా బెనర్జీ తరహాలో కవిత ఒక ఉప్పెనలా దూసుకొస్తున్నారని అభివర్ణించారు. కవిత ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి చేరవేసేందుకే ఈ నెల రోజుల జెండా పండుగ కార్యక్రమాన్ని రూపకల్పన చేశామని ఆయన వెల్లడించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగరేసి, గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ఇందుకోసం కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రంగన్న గౌడ్, జెపి శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చటన్ పల్లి ఆంజనేయులు, వెంకటయ్య, రాజు నాయక్, మాజీ సర్పంచ్ దుర్గమ్మ, మహిళా నాయకురాళ్లు ఎన్. ప్రవీణ, ఇంద్రజ, సుమ సునీత, అర్చన, ప్రమీల తదితర పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లకు ప్రశంసా పత్రాల బహూకరణ



నిజామాబాద్, మే 22 :( విజన్ ఆంధ్ర ) వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా సామాజిక మాధ్యమాల ద్వారా కృషి చేసిన సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు బహూకరించి సత్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరుల చేతుల మీదుగా సామాజిక మాధ్యమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యల గురించి విశేషంగా కృషి చేసిన దృష్ట్యా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను సత్కరించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి,మే 22 (విజన్ ఆంధ్ర) : దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అనగారిన వర్గాల శ్రేయస్సుకోసం భాగ్య రెడ్డి వర్మ కృషి చేశారన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపు మాపేందుకు పోరాటం చేశారని కొనియాడారు. దళిత ఉద్యమ పితా మహుడిగా, సంఘ సంస్కకర్తగా భాగ్యరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని, మహనీయుల చరిత్ర, త్యాగాలను బావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను బావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాంజీ రావు, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గంధం నాగరాజు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

**- రూ.2 కోట్ల విలువైన 385 కేజీల గంజాయి స్వాధీనం**





కొత్తగూడెం బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర) : జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వాహన తనిఖీలలో మొత్తం 385 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.2 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీవో చెక్‌పోస్ట్ వద్ద అశ్వారావుపేట పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ఆంధ్రప్రదేశ్‌ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి రాజస్థాన్‌కు తరలిస్తున్న 300 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో ఒక కారు, ఒక లారీని సీజ్ చేసి నలుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఒడిశా నుంచి బెంగళూరుకు తరలిస్తున్న కారులో 85 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. జిల్లాలో 2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు మొత్తం 212 కేసులు నమోదు కాగా, 15,398 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని 677 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.77 కోట్లు ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు ముగ్గురిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించగా, గంజాయి సేవిస్తున్న మరో 10 మందిని గుర్తించి డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్, అశ్వారావుపేట, లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నాయిని రాజేందర్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**- హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 22 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా ) చైర్మన్ ఇనగాల వెంకట్రావు రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పై అవాక్కులు, నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదని, ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యే ని ఉద్దేశపూర్వకంగా లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు. విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన, కేటీఆర్ సర్వేల్లో గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు సొంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నాయిని కి ఉన్న భక్తి, నిబద్ధత ఎంత ఉందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. మొత్తం ఆలయ వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారని, మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి, వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు.

# ఇంటి గణన ప్రక్రియను జూన్ 9 నాటికి పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 22 (విజన్ ఆంధ్ర) జనగణన-2027లో భాగంగా మే 11న ప్రారంభమైన ఇంటి గణన ప్రక్రియను వేగవంతం చేసి, జూన్ 9వ తేదీ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటి గణన పురోగతిపై శుక్రవారం రాష్ట్ర జనగణన అధికారి భారతి హోలికేరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఇంటి గణన ప్రక్రియను వేగవంతం చేసి, జూన్ 9వ తేదీ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియను కచ్చితత్వంతో, సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. విసి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి గణన ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, సిపిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర ) : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మీ రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

**- ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పిఎస్ఆర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర ) : పేదప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ తో కలిసి ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 61 మంది లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్, మంచిర్యాల తోపాటు దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలకు చెందిన 61 మంది లబ్దిదారులకు రూ, 40 లక్షల 71 వెయ్యి 4 వందల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లాలోని ప్రజలకు అండగా ఉంటారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్, రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని, త్వరలో మంచిర్యాల రూపురేఖలు మారానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం



కామారెడ్డి బ్యూరో మే 22 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,ఈకార్యక్రమంలో భాగంగా14 వివిధ ప్రభుత్వ శాఖలు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా తీసుకొని పారదర్శక పరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా చేరే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కేవలం సమీక్ష సమావేశాలకు పరిమితం కాకుండా గ్రామాలు, పట్టణాల్లో కనిపించే మార్పుగా మారాలని అన్నారు. ప్రతి శాఖకు ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించిందని, వాటి అమలులో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, తాగునీరు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని, సమయపాలనతో పనులు పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ పథకాలను అందరికీ చేరవేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందన్నారు వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు మోటరైజడ్ వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానము ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వేసవి శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలు

నస్పూర్, ఏప్రిల్ 22 (విజన్ ఆంధ్ర): సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుండి మే 20 వరకు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్ లో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమాలు 25 రోజుల పాటు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ప్రగతి స్టేడియం, ప్రాణహిత స్టేడియం, మనోరంజన్ సముదాజ్లో కొనసాగాయి. ఈ శిక్షణా శిబిరంలో ఫుట్బాల్, వాలీబాల్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్ మరియు బాక్సింగ్ విభాగాలలో మొత్తం 110 మంది బాల బాలికలకు ప్రత్యేక శిక్షణపొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ చేతుల మీదుగా 25 రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న చిన్నారులకు క్రీడా దుస్తులు అందజేశారు. సింగరేణి సంస్థ ప్రతీ సంవత్సరం వేసవి సెలవులలో కార్మికుల పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసే లక్ష్యంతో ఈ క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జీఎం తెలిపారు. శిక్షణపొందిన



బాల బాలికలు భవిష్యత్తులో ప్రతిభావంతమైన క్రీడాకారులుగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి సింగరేణి సంస్థకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ , గుర్తింపు సంఘం నాయకులు చంద్రమోహన్, డీజీఎం పర్సనల్ డాక్టర్ ఎస్. అనిల్ కుమార్, క్రీడల గౌరవ కార్యదర్శి కె.సృజన్ పాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ సకినాల నర్సయ్య, ఇండోర్ కెప్టెన్ టి. సురేష్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగాకా నాకాబంది నాకాబందీ తనిఖీలు

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా 'నాకాబందీ' తనిఖీలు: 109 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, 23 వాహనాలు సీజ్ చేశామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీసులు జిల్లావ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నిన్న సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన కూడళ్లు, చౌరస్తాలు, ప్రధాన రహదారుల వద్ద ఏకకాలంలో అత్యంత అప్రమత్తంగా, విస్తృతంగా 'నాకాబందీ' నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై నిఘా ఉంచడం, రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిని నియంత్రించడమే లక్ష్యంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా సరిహద్దులతో పాటు అంతర్గత రహదారులపై పోలీసులు గట్టి నిఘా ఉంచి, అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాలను,



వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై 109 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అలాగే సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని, నిబంధనలు ఉల్లంఘించిన 23 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ తనిఖీలలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ.. 'పాపిల్లాన్' డివైస్ ద్వారా పాత నేరస్థులు, అనుమానితుల వేలిముద్రలను సేకరించి వారి నేర చరిత్రను పరిశీలించారు. చట్టాన్ని, నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులోనూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# టాటా ఐపీఎల్ మ్యాచ్ చూసేందుకు సికెఎంలో ఉచిత స్క్రీన్ షో

హనుమకొండ జిల్లా ప్రతినిధి , మే 22 ( విజన్ ఆంధ్ర ): ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడారంగంలో ఉత్కంఠ భరితంగా క్రీడాభిమానులకు ఆసక్తి రేపించే టాటా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లను వరంగల్ సికెఎం కళాశాల మైదానంలో ఈనెల 23,24 తేదీలలో బహిరంగంగా ఎల్ఈడి స్క్రీన్ లను ప్రదర్శిస్తున్నట్లు ఐపీఎల్ 2026 ఫ్యాన్ పార్క్ ప్రతినిధి పి.సదాశివ తెలిపారు. శుక్రవారం హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధి మాట్లాడుతూ ఇంతకు ముందు కంటే పెద్దగా, క్రేజీగా క్రికెట్ అభిమానులు పాల్గొనే విధంగా ఐపీఎల్ మ్యాచ్ తయారైందనీ,ఈలలు, చీరింగ్, ముఖానికి పెయింటింగ్, గట్టిగా కేకలు పెట్టడం, క్రేజీ విన్యాసాలతో, ఈసారి అంతా అభిమానుల హడావిడి,క్రికెట్, క్రీడాకారులు, అభిమాన జట్ల పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తున్న అభిమానులు, ఇంకా ఎన్నో వాటితో ఐపీఎల్ 2026 ఫ్యాన్ పార్క్స్ అభిమానులు 45 నగరాలకు చేరుకున్న ఈ ఫ్యాన్స్, ఫ్యాన్ పార్క్స్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్ తీసుకోవడానికి సిద్ధమయ్యాయన్నారు. పెద్ద స్క్రీన్ పైన కాప్చర్ చేయబడిన ప్రతి ఉత్కంఠ భరితమైన క్షణం తో,




ప్రతి వేదిక లైవ్ యాక్షన్ ను ప్రసారం చేస్తూ అభిమానులకు స్టేడియం వంటి భావన కలిగిస్తుందన్నారు. ఇందులో ప్రవేశం పూర్తిగా ఉచితం అవడం వలన అభిమానుల్లో ఎవరూ కూడా దానిని మిస్ చేయకుండా ఐపీఎల్ అధికారిక స్పాన్సర్స్ ద్వారా మ్యూజిక్, కొన్ని వినోదాత్మక కార్యకలాపాలతో వినోదం, ఉద్వేగం రెట్టింపవుతుందన్నారు. ఎంతో వినోదంతో, తమ టీమ్స్ కోసం తాము అప్పటికే స్టేడియంలో ఉండి వారిని ప్రోత్సహిస్తున్నామని అభిమానులు భావించే విధంగా, ఉల్లాసోత్సాహం, ఉద్వేగానికి మరింత అదనంగా, ఫ్యాన్ పార్క్స్ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిద్ధేశ్వర్, రంజిత్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్లు వేడెక్కకుండా విద్యుత్ సిబ్బంది ముందస్తు చర్యలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర ) : రోజురోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతుంది. పగటి ఉష్ణోగ్రత్తలు 46 డిగ్రీలు దాటుతుండటంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వేడెక్కుతున్నాయి. భూమిలో ఉన్న ఉష్ణోగ్రత్తల వేడి ట్రాన్స్ఫార్మర్ల కు వేడెక్కకుండా వాటి డిటిఆర్ (ఎర్త్ ) లకు ట్యాంకార్లతో విద్యుత్ సిబ్బంది నీళు పోస్తున్నారు.శుక్రవారం నస్పూర్ మండలం ఆర్ అండ్ ఆర్, రైతు కాలనీ, జగదాంబ కాలనీ ఏరియాలో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ కండె శ్రీనివాస్, నస్పూర్ లైన్మెన్ అనీఫ్ ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నస్పూర్ మండల విద్యుత్ శాఖ ఏ ఈ రాంచందర్ ఆదేశాల మేరకు డిటిఆర్ లకు నీళ్లు పోయడం జరుగుతుందని అన్నారు.గత ఏడాదికంటే ఈ ఏడాది వేసవిలో ఉష్ణోగ్రత్తలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండల తీవ్రతలకు భూమిలోపల వేడి



ఉష్ణోగ్రత్తల వల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు సైతం వేడెక్కి విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు వేడెక్క కుండా ముందు జాగ్రత చర్యలు చేపట్టి వినయోగదారులకు విద్యుత్ సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.అసిస్టెంట్ లైన్మెన్ రాజేందర్, సిబ్బంది ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**- 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా వడ్డేపల్లి చెరువు కట్ట వద్ద స్వచ్ఛత కార్యక్రమం**

హనుమకొండ జిల్లా ప్రతినిధి 22 ( విజన్ ఆంధ్ర ) : 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం ఉదయం వడ్డేపల్లి చెరువు కట్ట వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, జీడబ్ల్యూఎంసీ అధికారుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వడ్డేపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యాటక ప్రాంతాల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక రోజు "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాల్లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రమైన, హరిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.




పారిశుద్ధ్య కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ బాధ్యతగా భావించకుండా ప్రజలు భాగస్వాములుగా మారాలని సూచించారు. వినియోగించిన వ్యర్థాలను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించవచ్చని పేర్కొన్నారు.ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ప్రాంతాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్లో ఉన్న వడ్డేపల్లి ట్యాంక్బండ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి శివాజీ, జిడబ్లుఎంసి సిహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, మున్సిపల్ అధికారులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

**- భద్రాద్రి కొత్తగూడెంను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలి**

**- కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం క్లబ్ లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మూడ్ గణేష్ తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్ను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల అమలు, 99 రోజుల కార్యాచరణలో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలను వివరించారు.

**రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ అంకిత్**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక



పాలన అందించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల స్థాయిల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని తెలిపారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పనిచేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**ప్రజా పాలనతో ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ : కూనంనేని**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి : పాయం వెంకటేశ్వర్లు**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

**ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి : కోరం కనకయ్య**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమావేశం అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

# రెండేళ్లలో కేవలం 8.9 శాతం పురోగతి సాధిస్తే ఎలా..?

**- జుక్కల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై అసంతృప్తి**

**- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు హాట్ కామెంట్**

**- గరీబోళ్లు,కోసం మాట్లాడితే కాంట్రవర్సా!**

**- హౌసింగ్ పీడీ ని ప్రశ్నించిన జుక్కల్ ఎమ్మెల్యే**

**- సమాధానం లేక తలబడిన హౌసింగ్ పీడీ**

**- పోలీసులు తీరు మార్చుకోవాలి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు**

కామారెడ్డి బ్యూరో మే 22 ( విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నత్తనడకతో పోటీ పడుతుందని హౌసింగ్ పీడీ ని నిలదీశారు. దొంగలకు ఇసుక వెళ్తుందని అమాయకులకు ఇసుక రాకుండా చేస్తున్నారని శాఖల సమన్వయ లోపంతో జుక్కల్ నియోజకవర్గం లో ఇందిర మహిళలు నిర్మాణం నత్తతో పోటీపడుతుందన్నారు.

గరీబోళ్లు, ప్రజల కోసం మాట్లాడితే కాంట్రవర్సీ అయితే తాను ప్రతిరోజూ మాట్లాడతానని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు హాట్ కామెంట్స్ చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గరీబోళ్లు, ప్రజల కోసం



మాట్లాడితే కాంట్రవర్సీ అయితే తాను ప్రతిరోజూ మాట్లాడతానని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు హాట్ కామెంట్స్ చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జుక్కల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

- నియోజకవర్గంలో 473 ఇళ్లు..

నియోజకవర్గంలో 473 ఇందిరమ్మ ఇళ్లు ఫైనల్ స్టేజ్ లో ఉన్నాయని అధికారుల నివేదిక ప్రకారం పూర్తికావడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతుందని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రెండేళ్ల నుంచి 8.9 శాతం మాత్రమే పురోగతి ఉండటం పట్ల అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇంతలా నత్తనడకన సాగడానికి గల కారణాలు చెప్పాలన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని తెలిపారు. త్వరలో పూర్తి అవుతాయని ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వవద్దని సూచించారు. సంబంధిత శాఖలో కో ఆర్డినేషన్ లేదని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పక్కనే ఇసుక ఉంటే 50 కిలోమీటర్ల దూరం నుంచి తెచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారని తెలిపారు. మానవతా దృక్పథంతో చూడాలని చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.

- రెండేళ్లలో కేవలం 8.9 శాతం పురోగతి సాధిస్తే ఎలా..?

రెండేళ్లలో 8.9 శాతం పురోగతి సాధిస్తే మిగతా 90 శాతం పూర్తికావడానికి ఎన్నేళ్లు పడుతుందని ప్రశ్నించారు. ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యల పరిష్కారం ప్రభుత్వం రూపొందించిన యాప్ లోనే ఉన్నాయని, వాటిని అధికారులు అర్థం చేసుకోవడం లేదన్నారు. మొబైల్ మీద కేటాయించే సమయంలో 2 శాతం యాప్ మీద కేటాయించాలన్నారు. తాను వచ్చేటప్పుడు ఒక మీడియా పర్సన్ ఇవాళ ఏదైనా కాంట్రవర్సీ మాట్లాడుతున్నారా అని అడిగారని, గరీబోళ్లు, ప్రజల సమస్యలపై మాట్లాడితే కాంట్రవర్సీ అయితే తాను ప్రతిరోజూ కాంట్రవర్సీ మాట్లాడతానని తెలిపారు. గరీబోళ్లు ట్రాక్టర్ ఇసుక ఎక్కువ తెచ్చుకుంటే ఏమి కాదని, దొంగలను మాత్రం వదలకూడదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక తెచ్చుకుంటే వారిపై కేసులు పెడతారా అని ప్రశ్నించారు. లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవాలా..? కోర్టుల చుట్టూ తిరగాలా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అధికారులను ఉద్దేశించి అన్నారు.

# హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్‌లో అత్యాధునిక 'రోబోటిక్ సర్జరీ'

## "ఎంఆర్ లినాక్" సాంకేతికతతో చిన్న రంధ్రాల ద్వారానే క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలు

**- ఆరోగ్యకరమైన కణాలకు హాని లేకుండా రేడియేషన్ థెరపీ**

**- క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు**

**- పర్మనెంట్ కొలోస్టమీ అవసరం లేని సరికొత్త విధానం**

**- హన్మకొండ ప్రెస్ మీట్‌లో యశోదా హాస్పిటల్స్ వైద్య నిపుణులు వెల్లడి**



హనుమకొండ, జిల్లా ప్రతినిధి మే 22 (విజన్ ఆంధ్ర ): క్యాన్సర్ చికిత్సా రంగంలో వస్తున్న సాంకేతిక ఆవిష్కరణలు రోగులకు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని యశోదా హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) నిపుణులు వెల్లడించారు. ముఖ్యంగా రోబోటిక్ సర్జరీ, "ఎంఆర్ లినాక్" రేడియేషన్ టెక్నాలజీలు క్యాన్సర్ వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. శుక్రవారం హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ రేడియేషన్ ఆంకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ఇ. రాజేష్ గౌడ్ ఈ అత్యాధునిక చికిత్సా విధానాల వివరాలను వెల్లడించారు.

**8 ఎంఎం చిన్న రంధ్రాలతోనే రోబోటిక్ సర్జరీ :** గతంలో లాగా పెద్ద కోతలు లేకుండా, కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా హై-డెఫినిషన్ 3డి విజన్, మనిషి చేతి కదలికలను అనుకరించే ప్రిస్టెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ సాయంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చితత్వంతో చేయవచ్చని డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. మహిళల క్యాన్సర్లు : గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో 'రాడికల్ హిస్టరెక్టమీ' వంటి సర్జరీలను సురక్షితంగా చేయవచ్చును. దీనివల్ల గతంలో 45 రోజులు ఉండాల్సిన హాస్పిటల్ స్టే, ఇప్పుడు ఖచ్చితంగా 24 గంటలకే పరిమితమైంది.

యూరాలజీ, కిడ్నీ క్యాన్సర్లు : ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో నరాలు దెబ్బతినకుండా కాపాడటం ద్వారా రోగి జీవన నాణ్యత మెరుగవుతుంది. కిడ్నీ క్యాన్సర్లలో పూర్తి కిడ్నీ తీసేయకుండా కేవలం ట్యూమర్‌ను మాత్రమే తొలగించే (పార్టీల నేఫ్రెక్టోమి) సదుపాయం లభిస్తుంది. మంచి ప్రయోజనాలతో పాటు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, చిన్న మచ్చలు ఏర్పడటంతో పాటు రోగులు అత్యంత వేగంగా కోలుకుని తమ పనుల్లో చేరిపోవచ్చును.కోలోరెక్టల్ క్యాన్సర్ చికిత్సలో స్మార్ట్ సాంకేతికత

కోలోరెక్టల్ (పెద్దపేగు) క్యాన్సర్లలో కూడా ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చిందని వైద్యులు తెలిపారు. ట్యూమర్‌ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు రోగులకు పర్మనెంట్ కొలోస్టమీ (కృత్రిమ మలద్వారం) అవసరం లేకుండా చేయగలుగుతున్నామని వివరించారు. ఇందులో వాడే 'స్మార్ట్ స్టాప్లర్' టెక్నాలజీ ద్వారా పేగు చివరలను (బౌల్ ఎండ్స్) మరింత సురక్షితంగా కలపవచ్చని, దీనివల్ల లీకేజ్ ప్రమాదం తప్పుతుందని పేర్కొన్నారు. అలాగే మెరుగైన నాడుల రక్షణ (నేర్వ్ ప్రిజర్వేషన్ ) వలన యూరినరీ, సెక్సువల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ కూడా బాగుంటుందని వెల్లడించారు.

**రేడియేషన్ రంగంలో సరికొత్త యుగం : "ఎంఆర్ లినాక్"**

వైద్య నిపుణులు డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ.. రేడియేషన్ అనగానే రోగుల్లో ఉండే సైడ్ ఎఫెక్ట్స్ భయాలను దూరం చేసేందుకు దేశంలోనే తొలిసారిగా యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో "ఎంఆర్ లినాక్" టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకతతో ఒకే మిషన్‌లో ఎమ్మారై స్కాన్, లీనియర్ యాక్సిలేటర్ (లైనాక్ ) కలిసి పనిచేస్తాయి. ప్రతిరోజు రేడియేషన్ ఇచ్చే ముందు రోగికి ఆటోమేటిక్‌గా ఎమ్మారై స్కాన్ జరిగి, ట్యూమర్ సైజు, స్థానాన్ని బట్టి మిల్లీమీటర్ స్థాయిలో ఖచ్చితత్వంతో రేడియేషన్ ఇస్తారు.

సైడ్ ఎఫెక్ట్స్ లేవు, పక్కన ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి హాని జరగదు. సాధారణ రేడియేషన్‌లో వచ్చే వాంతులు, అలసట, చర్మ సమస్యలు ఇందులో ఉండవు.

తక్కువ కాలంలో చికిత్స: ప్రోస్టేట్, బ్రెయిన్, లంగ్, ప్యాంక్రియాస్ వంటి కష్టమైన క్యాన్సర్లకు కొన్ని సందర్భాల్లో కేవలం 5 రోజుల్లోనే చికిత్స పూర్తవుతుంది. ఈ అత్యాధునిక సాంకేతికతలు క్యాన్సర్ రోగులకు ఆర్థిక, శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించి మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ టీమ్ లీడర్ సాయి వెంకట, డిప్యూటీ మేనేజర్ విజయ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ యూ మండలంలో నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు

***5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం ఇద్దరు నిందితులపై కేసు నమోదులి.***

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.మే 22.విజన్ ఆంధ్ర : కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. శుక్రవారం సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి మొత్తం 68 కిలోల (152 ప్యాకెట్లు) పత్తి విత్తనాలు లభించాయి. ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 450 గ్రాముల చొప్పున విత్తనాలు ఉండగా, వాటిపై ప్రభుత్వ ఆమోదిత వివరాలు, క్యూ ఆర్ కోడ్, హాలోగ్రామ్, లాట్ నెంబర్ వంటి గుర్తింపులు లేకపోవడం గమనించారు. దీంతో వెంటనే వ్యవసాయ శాఖ అధికారి ఆనందరావుకు సమాచారం అందించగా, ఆయన పరిశీలించి వాటిని నకిలీ పత్తి విత్తనాలుగా నిర్ధారించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఆసిఫాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి అశోక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా, గత రెండు నెలలుగా సిర్పూర్ మండల పరిధిలో సుమారు 6.75 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను లాభాపేక్షణతో రైతులకు సరఫరా చేయాలనీ తీసుకరాగా, నిందితుడు నెం.2 నైతం జంగు ఇంటి వద్ద మరో (1100 ప్యాకెట్స్) 4.90 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోగా, మొత్తం 5.45 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం పరుచుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అనుమతులు ఉన్న విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో గాని, డయల్ 100 ద్వారా గాని తెలియజేయాలని కోరారు.

# భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



కామారెడ్డి బ్యూరో మే 22 (విజన్ఆంధ్ర)సామాజిక సంస్కర్త, దళితోద్యమ ప్రముఖ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య, సామాజిక సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యే ప్రధాన ఆయుధమని భావించి, వారికి చైతన్యం కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ భావనతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, యస్ సి డెవలప్మెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి



సూర్యాపేట, మే 22 : (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమకారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వేసిన కె.కేశవరావు కమిటీలో ఉద్యమ సంఘాలను కలుపుకోవాలన్నారు. జూన్ 2వరకు ప్రతి ఉద్యమకారుడికి 250గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్, 100ఎకరాల్లో స్మృతివనం, కోటి రూపాయల రుణంతో పాటు రూ 25లక్షల సాదారణ ప్రమాదభీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం టీయుజేఏసి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కట్ట రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దువ్వ గిరి, ఉపాధ్యక్షులుగా వారాల దయాకర్, జిల్లా కార్యదర్శిగా చింత వెంకన్న, కోశాధికారిగా మేడబోయిన గంగయ్య, పట్టణ అధ్యక్షులుగా ఎస్.కె.యూసుఫ్ షరీఫ్, కార్యదర్శిగా అనకొండ సైదులు, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కంచి మంగమ్మ, ప్రదాన కార్యదర్శిగా కొరివి కల్పన, ఉపాధ్యక్షులుగా కొడిదల పద్మ, కార్యవర్గ సభ్యులుగా కుంచం కళమ్మ, అమ్రోజు వెంకటమ్మ, గరిగంటి రాములమ్మ, కంచి రజినిలను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్కుమార్, టీయుజేఏసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల యాదగిరి, రాష్ట్ర నాయకులు కె.సత్య, మామిడిశెట్టి అంజయ్య, కట్ట రాజన్న, మీసాల ప్రసాద్, ధరావత్ నాగునాయక్, బి. సుదాకర్, దువ్వ గిరి, వారాల దయాకర్, లింగంపల్లి మురళి, కలమ్మ , మల్లమ్మ, ఆలకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జయ జయ హే గీతం తో ప్రారంభమైన జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు సమావేశం



కామారెడ్డి బ్యూరో మే 22 (విజన్ఆంధ్ర)జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,, పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బాన్సువాడ ఎం యల్ ఎ, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి, గ్రంథాలయం చైర్మన్ చంద్రకాంతరెడ్డి, కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, జెడ్పి సీఈఓ ఛందర్ నాయక్, శుక్రవారం సత్య కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి , జయ జయ హే గీతం తో ప్రారంభించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తాం

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే -22 విజన్ ఆంధ్ర జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమా పథకాలు అందిస్తామని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్ అన్నారు శుక్రవారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయములోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అనిల్ జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకాష్ ఆసిఫాబాద్ రాజస్వ మండలధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు , మహాలక్ష్మి, గృహ జ్యోతి , సన్న రకం వారి ధాన్యనికి క్వింటళుకు 500 రూపాయల భోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ , మహిళా శక్తి బ్యాంకు లింకేజి ద్వరా వడ్డిలేని ఋణాలు, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వచ్చే నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివె విద్యార్థులకు అల్పహారం, కుటుంబ జీవిత భీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యంగా విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి సేంద్రియ వ్యవసాయం ఆయిల్ ఫాం సాగు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తిసుకుంటుశీదని సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తిసుకోవాలన్నారు అంతకు ముందు అదనపు కలెక్టర్ రెవిన్యూ యం డెవిడ్ ముఖ్య మంత్రి సందేశం చదివి వినిపించారు ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖా, గృహ నిర్మాణ శాఖా, విద్యుత్ శాఖ, గ్రామినాబివ్రుద్ధి శాఖ , పౌర సరఫరాల శాఖ అధికారులు తమశాఖల అద్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు ,సర్పంచులు , కౌన్సిలర్లు ,మహిళా సంఘాల సభ్యులు ,తదితరులు పాల్గొన్నారూ.

# చిందం రాయమల్లుని పరామర్శించిన సామాజిక కార్యకర్త బి.సత్యనారాయణ



భూపాలపల్లి జిల్లా 22 మే (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నివసిస్తున్న సామాజిక కార్యకర్త భీమనాథుని సత్యనారాయణ ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో సీనియర్ చేనేత కార్మిక నాయకుడు పద్మశాలి సంఘం నాయకులు. ములుగు పట్టణంలో 15 ఎకరాల స్థలాన్ని అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి ఆయంలో 1970.లో ప్రభుత్వంతో మంజూరు చేయించుకుని చేనేత కార్మికులకు ఇళ్ల స్థలాలు. ఇప్పించి వీవర్స్ కాలనీగా నామకరణం చేయించిన చిందం రాయమల్లు ని తన ఇంటి వద్ద పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది . ఆయన అనుభవాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటానని అన్నాడు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు. భీమనాథుని సత్యనారాయణ.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్, చిత్రపటానికిపాలాభిషేకం చేసిన పూజల హరికృష్ణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 22 ఏరాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు కనీస వేతనం 20 వేలు గా తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఃఈ చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా శుక్రవారం సిద్దిపేట జిల్లా ముస్తాబాద్ చౌరస్తా లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యం లో ,కాంగ్రెస్ నాయకులు సీఎం, కార్మిక శాఖ మంత్రి, ఇంచార్జ్ పూజల హరికృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపిక్రిష్ణ ముఖ్య అతిథి పాల్గొని వారు విలేఖరులతో మాట్లాడుతూ కార్మికులకు ఈ నిర్ణయం వల్ల మేలు చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ నిర్ణయం ద్వారా మరోసారి నిరూపించడం జరిగిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 20 వేలు నిర్ణయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించినందుకు కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దశీ లక్ష్మి, మహిళా టౌన్ అధ్యక్షులు మార్క పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎర్ర మహేందర్,అర్షద్,వాహబ్,గాయశుద్దీన్,రషద్,ఆతిక్ టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, వైస్చైర్మన్బుస్సరాజశేఖర్,ఆత్మడైరెక్టర్లుఅజమాత్, అశోక్,జనార్దన్ రెడ్డి,బూర్గుపల్లి సర్పంచ్బాలయ్య,ప్రవీణ్, మల్లేశం,స్రవంతి,రజని,సన తదితరులు పాల్గొన్నారు


# భాష యాస మార్చుకోకపోతే ఖబర్దార్ వినయ్ భాస్కర్

## -జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 22 (విజన్ ఆంధ్ర)వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, భాష యాస మార్చుకోకపోతే బుద్ధి చెప్తామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ భాస్కర్ పై ధ్వజమెత్తారు. నగరంలో న్యూ శాయంపేట కూడలిలో చదును చేసిన స్థలాన్ని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఈ స్థలానికి సమీపంలో హనుమాన్ దేవాలయం ఉందని చెప్పారు. ఇక్కడ మరో విగ్రహం అవసరమని దురుద్దేశంతో తెచ్చిపెట్టి రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వినయ్భాస్కర్ భూకబ్జా చరిత్ర అసెంబ్లీ వరకు అందరికీ తెలిసిందేనని దుయ్యబట్టారు. ఆయన దండుపాలెం ముఠాను చూస్తేనే భూమిలే వణికి పోతున్నాయని విమర్శించారు. వందేళ్ల చరిత్ర కలిగిన సెంట్రల్ జైలును కూల్చివేసి పక్క రాష్ట్రంలో భూములను తాకట్టు పెట్టింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. 100 కోట్ల అప్పుతో నిరుపేదలకు వైద్యం అందించే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి బాగుపడేదని పేర్కొన్నారు. సెంట్రల్ జైలు ప్రాంతం ఆవరణలోని నల్ల పోచమ్మ గుడి, సాయిబాబా ఆలయమును ఎవరికి తెలియకుండా కూల్చివేసింది మీరు కాదా.. అని ఆమె ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే మార్గంలో చేస్తున్న ప్రయత్నాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అధికారం కోల్పోయిన బాధలో ఉండి మతిస్థిమితం లేకుండా కాంగ్రెస్ నేతలను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైర్ల చోరీ



ముధోల్: 22మే:విజన్ ఆంధ్ర ముధోల్ మండ లంలోని విట్టోలి తండా, కారేగాం పెట్రోల్ బంక్ వద్ద గల వ్యవసాయ పంట పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ తీగలను గుర్తుతెలియని దొంగలు చోరీ చేశారు. బాధిత రైతు శుక్రవారం పంటపొలాలకు వెళ్లగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింది పడిపోయి కనిపించింది. దీంతో సమాచారాన్ని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అందించగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో గల కాపర్ తీగలను చోరీ గురైందని తెలుసుకున్నారు. క్లోజ్ టీమ్ బృందం తనిఖీలు చేసి వివరాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు

# మాదిగల ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం



సూర్యాపేట మే 22:(విజన్ ఆంధ్ర)ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్, దయానందశీ, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికేసిఎం మైన్, ఏరియా స్టోర్స్, ఎంవీటీసీ విభాగాల్లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు




కొత్తగూడెం బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు చెందిన వికేసిఎం మైన్, ఏరియా స్టోర్స్‌లో, మధ్యాహ్నం 3 గంటలకు సివిల్, ఎస్&పీసీ, డిస్పెన్సరీ, ఎంవీటీసీ విభాగాలకు సంబంధించి ఎంవీటీసీ కేంద్రంలో సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

గతంలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని నాణ్యమైన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని, ఉత్పత్తి ' ఉత్పాదకత పెంపుతో పాటు యంత్రాల సమర్థ వినియోగం, రక్షణ ప్రమాణాల పాటింపు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, గనుల పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమయపాలన, భద్రతా నియమాల పాటింపు, విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తే అధిక ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని, ప్రతి ఉద్యోగి ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశం ముఖ్య ఉద్దేశం సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడమేనని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహరావు, ఏజీఎం (ఫైనాన్స్) బీబత్స, డీజీఎం (ఐఈడి) యోహాన్, ఎస్ఈ నాగభూషణం, డీజీఎం (ఏరియా స్టోర్స్) లక్ష్మణమూర్తి, వికేసిఎం మేనేజర్ మురళి, ప్రాజెక్టు ఇంజనీర్ హరిప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, విటిసి మేనేజర్ లక్ష్మణ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.మణి, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


# బాలిక విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

## -జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర)దళితుల బాలబాలికల విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించారని తెలిపారు. సంఘసంస్కర్తగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి దురాచారాలను నిర్మూలించడం కోసం కృషి చేశారని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహానుభావులు చూపిన ఆదర్శనీయ మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తాను



భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా వీణవంక శ్రీనివాసాచారి ఏకగ్రీవంగా ఎన్నిక భూపాలపల్లి జిల్లా 22 మే (విజన్ ఆంధ్ర)రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి అధికారికంగా ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం విశ్వబ్రాహ్మణ సమాజంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. సమావేశ దృశ్యాలు,నాయకుల హాజరు,సభలో పాల్గొన్న సభ్యులు. ఈ నెల 17న భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన సమావేశంలో మండలాల అధ్యక్షులు,కమిటీ నాయకులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలోని మండల కమిటీలు వీణవంక శ్రీనివాసాచారిని జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. నియామక పత్రం అందజేస్తున్న దృశ్యాలు, నాయకులతో శ్రీనివాసాచారి. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారం భాస్కరాచారి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కురిమిల్ల రమేష్ హాజరయ్యారు. భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. నూతన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతన జిల్లా అధ్యక్షుడు వీణవంక శ్రీనివాసాచారి తెలిపారు.

# చెరువుల విధ్వంసం ఆపాలంటూ సీపీఎం ఆందోళన

## అక్రమ మట్టి తరలింపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బోయినపల్లి రాజన్న సిరిసిల్ల, మే 22 (విజన్ ఆంధ్ర):బోయినపల్లి మండలం వరదవెల్లి పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామం దుబ్బపల్లి చిట్కుచెరువు, విలాసాగర్ పెద్ద చెరువుల నుంచి జరుగుతున్న అక్రమ మట్టి తరలింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గత వారం రోజులుగా పదుల సంఖ్యలో లారీలతో ఎలాంటి సమయపాలన లేకుండా మట్టిని తరలిస్తున్నారని, దీంతో చెరువుల రూపురేఖలు మారిపోతున్నాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల ఎమ్మార్వో దృష్టికి సమస్యను తీసుకెళ్లినా సరైన స్పందన లేదని ఆరోపించారు. ప్రభుత్వం అధికారిక అనుమతులు లేవని చెబుతుండగా, కొంతమంది ఇరిగేషన్ అధికారులు అనధికారికంగా అనుమతులు ఇస్తున్నారని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ విమర్శించారు. చెరువులను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న రైతుల ప్రయోజనాలను కాపాడాలని, మట్టి మాఫియా అక్రమాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే అక్రమ తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి హామీని అమలు చేస్తాం

సూర్యాపేట మే 22:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట మున్సిపల్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చిందో అవన్నీ అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ పై చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు 36వ వార్డు డి మార్ట్ వెనక లైన్లో జాతీయ రహదారికి అనుసంధానం రోడ్డును ఆయన పరిశీలించి మాట్లాడారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేసేందుకు డాక్టర్ రమేష్ కుమార్ 10 వెడల్పుతో 118 ఫీట్లతో 131 గజాల స్థలాన్ని మున్సిపాలిటీకి అందజేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో మినీ ట్యాంక్ బండ్ పై ఇప్పటికే మూడున్నర కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మరో 15 కోట్లు డిపిఆర్ అయిందని వీటితో పార్క్, బ్రిడ్జి, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసి దేశానికే నెంబర్ వన్ చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు.మినీ ట్యాంక్ బండ్ కు ఆనుకొని ఉన్న సాయిబాబా దేవాలయాన్ని కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా యోగ, మెడిటేషన్ సెంటర్ గా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. 36 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు



షేక్ ఫారుక్ స్థానికులతో రాజారాం కాలేజీ నుంచి జాతీయ రహదారికి అనుసంధానం చేసే రహదారిని పరిశీలిస్తున్నామని మధ్యలో చర్చి అడ్డుగా ఉన్నదని సదరు పాస్టర్తో మాట్లాడక సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ విషయమై త్వరలో నిర్ణయం తీసుకొని ఆ రహదారిని జాతీయ రహదారికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు అడగకున్న మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ మాకు గుర్తు ఉందని ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు అందరం కృషి చేస్తామన్నారు.ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ సిడిఎంఓఏ ను కలవడం జరిగిందని త్వరలో అధిక నిధులు రానున్నాయని వాటితో సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీరారెడ్డి గార్ల సహకారంతో సూర్యాపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి పాటుపడతామన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి రమణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, సంద్రపాటి విజయ్ కుమార్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది,మద్దెబోయిన శ్రీనివాస్, నాగు నాయక్, పడిదల రవి, వాజిద్ మియా, రాచకొండ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సీఆర్ఓ పరిశోధన కార్యకలాపాలకు అంతరాయం



హైదరాబాద్, మే 22 (విజన్ ఆంధ్ర) : దేశంలోని ప్రముఖ బయోటెక్, పరిశోధన కేంద్రాలలో ఒకటైన హైదరాబాద్లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఒక లైఫ్ సైన్సెస్ కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ కేంద్రాన్ని గ్లోబల్ ఫండ్ యాక్టిస్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్మెంట్(బీఐఐ) యాజమాన్యంలోని లైఫ్ సైన్సెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్ఫామ్ అయిన ఆర్ఎక్స్ ప్రొపెల్లెంట్ నిర్వహిస్తోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, కేంద్రంలోని భద్రతా లోపం కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ఘటన వల్ల, భవనంలో పనిచేస్తున్న గ్లోబల్ కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(సీఆర్ఓ) ప్రాంగణానికి భారీగా భౌతిక, నిర్మాణ నష్టం వాటిల్లింది. ప్రభావితమైన ప్రయోగశాలలు మరియు పరిశోధన వాతావరణాలు ఔషధ ఆవిష్కరణ, క్లినికల్ పరిశోధన కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఫలితంగా, ఈ ఘటన సీఆర్ఓ చేపట్టిన కొనసాగుతున్న పరిశోధన కార్యక్రమాలు, ప్రాజెక్ట్ కాలపరిమితులు, క్లయింట్లకు అందించాల్సిన పనులలో గణనీయమైన అంతరాయాలకు దారితీసింది. ఈ ఘటనకు గల కచ్చితమైన కారణాన్ని నిర్ధారించడానికి, నష్టం యొక్క పూర్తి స్థాయిని అంచనా వేయడానికి ప్రస్తుతం తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

## ఎండల్లో ప్రయాణమా ! తస్మాత్ జాగ్రత్త

### ఎండ తీవ్రత తో పూర్తిగా దగ్ధమైన స్కూటీ తృటిలో తప్పిన ప్రమాదం



జూలూరుపాడు మే 23 (విజన్ ఆంధ్ర )ఎండ తీవ్రతతో స్కూటీ పూర్తిగా దగ్ధమైన సంఘటన జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామం వద్ద చోటుచేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ఓ కుటుంబం తమ స్కూటీపై ఖమ్మం నుండి పాల్వంచ వెళుతుండగా మార్గమధ్యంలో జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామం సమీపంలోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద స్కూటీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.స్కూటీపై ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు అప్రమత్తమై వెంటనే స్కూటీ దిగి పోయారు. ఒక్కసారిగా చెలరేగిన మంటలు వాహనంలోని పెట్రోల్ ట్యాంకు అంటుకోవడంతో స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. చుట్టుపక్కల ఉన్న వారు మంటల ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోయింది .అప్పటికే స్కూటీ పూర్తిగా దగ్ధమైపోయింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. సంఘటనతో కొత్తగూడెం ఖమ్మం జాతీయ రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు స్తంభించాయి.

## కొడుముంజలో విషాదం

### ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి రామప్ప ఆలయం సమీపంలో ఘటన



మృతులు హరిచరణ్ గౌడ్ (18), మణికంఠ (17)గా గుర్తింపు

వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 22 (విజన్ ఆంధ్ర):రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయం సమీపంలో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు నీటిలో మునిగి మృతి చెందారు.మృతులు సిరిసిల్ల పట్టణ శాంతినగర్కు చెందిన హరిచరణ్ గౌడ్ (18), చిర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మణికంఠ (17)గా గుర్తించారు.స్థానికుల సమాచారం మేరకు ఇద్దరు యువకులు కొడుముంజ గ్రామ పరిసర ప్రాంతానికి వెళ్లి నీటిలో ఈతకు దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. సమీపంలోని వారు గమనించి సహాయక చర్యలు చేపట్టినా అప్పటికే వారు మృతి చెందినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న వేములవాడ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామారెడ్డి జిల్లా డి ఆర్ డి ఏ పిడి గా దామోదర్ రెడ్డి



కామారెడ్డి బ్యూరో మే 22(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా నూతన డి ఆర్ డి ఏ పిడి గా దామోదర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు

## ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాస్థాయి సమావేశం

### జూన్ 2 నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశం




ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 22,(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అవసరమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బైపాస్ వద్ద ఉన్న ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని,ముఖ్యంగా రైతులకు రైతు బీమా,రైతు భరోసా అలాగే 6 గ్యారంటీల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని చెప్పారు.అయినప్పటికీ వివిధ రంగాలలో ఇంకా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు పంటల మార్పిడికి వెళ్లాలని,దేశ,కాల,వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలపై అవగాహన కల్పించుకోవాలన్నారు.రోజురోజుకు తగ్గిపోతున్న పశు సంపదను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సమస్యలు ఉత్పన్నం అయ్యేందుకు మనమే కారణం కావద్దని,సమస్యల పరిష్కారంపై లోతుగా ఆలోచించాలన్నారు.విద్య,సాగు నీరు,వైద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యారంగ అభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు మోడల్ పాఠశాలలు ఏర్పాటు,విద్యార్థులకు యూనిఫామ్స్,మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నదని,రానున్న విద్యా సంవత్సరం నుండి అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు.ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని,ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.గ్రామాలలో పారిశుధ్యం కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేశామని,తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ చేయడం జరిగిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని,జూన్ 2 నాటికి జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రజల కార్యక్రమాలతో అంకితమైన కార్యక్రమం అని అన్నారు.త్వరలో అమలు చేయనున్న కొత్త పథకం కుటుంబ జీవిత బీమా పథకాన్ని వివరించారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు ఉన్నాయని,వాటిపై కూడా దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కార్యక్రమంతో పాటు అలైవ్,అరైవ్,రోడ్డు భద్రతపై తీసుకున్న చర్యలను వివరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు,ఇతర ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి కార్యాచరణతో ప్రజలకు చేరువైన సంక్షేమం

### -సిద్దిపేట జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, విజన్ఆంధ్ర , మే 22: సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ విజయవంతంగా కొనసాగుతోంది. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామ స్థాయి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 500 మంది డ్రైవర్ల లైసెన్స్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పత్రాలను తనిఖీ చేసి అవసరమైన సూచనలు అందించారు. ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షించే "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు హిట్ అండ్ రన్ పరిహార పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు.సంక్షేమ హాస్టళ్లలో "కిచెన్ & శానిటేషన్ డ్రైవ్" నిర్వహించి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటలు, నృత్య పోటీలు నిర్వహించారు. హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టి తాగునీరు, మరుగుదొడ్లు, వంటశాలల సదుపాయాలను మెరుగుపరిచారు.సమ్మర్ క్యాంపుల ద్వారా కోడింగ్, యోగా, కళలు, క్రీడలు, కాలిగ్రఫీ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మహిళా సాధికారత, బాలల రక్షణ, గృహ హింస నిరోధం, చైల్డ్ హెల్ప్లైన్ 1098, మహిళా హెల్ప్లైన్ 181పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలల్లో బాల్య వివాహాల నిరోధం, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గాడ్జెట్ వ్యసనాలపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేశారు. రైతు వారోత్సవాల కింద మట్టి నమూనాలు సేకరించి భూ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ 36 రకాల యంత్రాలను ప్రదర్శించారు.పంటల మార్పిడి, సన్న రకం వరి సాగు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై రైతులకు సూచనలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు శిథిలావస్థ భవనాలను తొలగించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని "రాగి జావ/పాలు" అల్పాహార పథకం, కుటుంబ జీవిత బీమా వంటి కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.రైతుబీమా కింద 2,703 మంది రైతు కుటుంబాలకు రూ.135 కోట్ల క్లెయిమ్స్ చెల్లించగా, ధాన్య కొనుగోళ్ల ద్వారా రైతుల ఖాతాల్లో రూ.901 కోట్లు జమ చేశారు. చేయూత పింఛన్ల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులకు ప్రతి నెలా సామాజిక భద్రత అందిస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు.జిల్లాలో 26 మండల కేంద్రాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు చికిత్స, పశుగ్రాస విత్తనాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాల అమలుపై అధికారులు సమీక్ష నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న -జిల్లా కలెక్టర్ అధికారులు



వరంగల్ జిల్లా ప్రతినిధి మే22(విజన్ ఆంధ్ర);-ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం వరంగల్ హంటర్ రోడ్లోని శ్రీ కన్వెన్షన్లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బస్వరాజ్ సారయ్య, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మి, వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్ సారంగపాణి, సన్ప్రీత్ సింగ్, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్ పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి ముందు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించారు.విద్యుత్ శాఖ, బీసీ వెల్ఫేర్, రెవెన్యూ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, అగ్రిమాక తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పరిశీలించారు.

## కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలి

### -వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 22 (విజన్ ఆంధ్ర):కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్), సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులకు సూచించారు.రైల్వే లైన్ నిర్మాణ పురోగతి, భూ సేకరణ, పెండింగ్ పనులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి ప్రాజెక్టు పురోగతిపై సమీక్షించారురైల్వే లైన్కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ పనుల వేగవంతం, సమన్వయ చర్యలపై సమావేశంలో చర్చ జరిగిందిఈ వీడియో కాన్ఫరెన్స్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రాజేందర్ రెడ్డి, కె.ఎస్.బి. కుమారి, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, జిల్లా ఖజానా శాఖ అధికారి నవీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మ్యూజియంకు విద్యార్థుల పర్యటన

### -ఆర్టీసీ బస్సును ప్రారంభించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 22 (విజన్ ఆంధ్ర):ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్లో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాల సందర్భంగా "విజిట్ టు ది మ్యూజియం" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కరీంనగర్ మ్యూజియం సందర్శనకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల్లో చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన పెంపొందించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

### ఘనంగా జయంతి వేడుకలు

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో), మే 22 : దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు.ఎం.భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యకు, ప్రగతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు చల్లాలి

## సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ఎండ తీవ్రత కారణం. 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ డిమాండ్



కొత్తగూడెం బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర)ఎండ తీవ్రత ప్రాంతాల్లో సింగరేణి యాజమాన్యం రోడ్లపై నీళ్లు చల్లాలని అలాగే మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ డిమాండ్ చేశారు. డివిజన్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ ల పేరుతో అడవులను నరకడం దానికి తగ్గట్టుగా సమతుల్యాన్ని పాటిస్తూ అడవులను పెంచక పోవటం వల్ల ఎండ తీవ్రత ఉష్ణోగ్రత పెరిగి ప్రజలు వడదెబ్బతో చనిపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరియు మరొకవైపు చెట్లను నరికి ఆ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం వల్ల సోలార్ ప్లాంట్ తో రామవరం మొత్తం అగ్నిగుండంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం గతంలో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత పెరిగినప్పుడు కార్మిక వాడల్లో రోడ్లపై నీళ్లు చల్లేవారని తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మిక వాడల్లోని రోడ్లపై నీళ్లు చల్లారని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామ్ రాకేష్, వాసం బాబు, ఉపతల శీను, గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

## -మహిళా సంఘాల భవనాలకు వెంటనే నిధులు మంజూరు
## క్షేత్రస్థాయిలో రూ.10 లక్షలతో షెడ్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి
## దివ్యాంగ పిల్లల కోసం 342 ప్రత్యేక పరికరాల పంపిణీ
## కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట మే 22:(విజన్ ఆంధ్ర)జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయి అధికారులు సమష్టి ఆలోచనలతో, కలిసికట్టుగా పని చేస్తూ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం స్థానిక రవి మహల్ లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి తోడుగా ఉంటారని భరోసా ఇచ్చారు.

**మహిళా సంఘాల భవనాలకు ప్రాధాన్యత..**

గ్రామాల్లో మహిళా సంఘాలకు స్వంత భవనాలు లేకపోతే, సంబంధిత ఎంపీడీఓ ద్వారా తగిన ప్రతిపాదనలు పంపించాలని, అలా వచ్చిన ప్రతిపాదనలకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ స్పష్టం




చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 370కి పైగా భవనాల ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో ఇప్పటికే 200 మహిళా సంఘ భవనాలకు గ్రౌండింగ్ పూర్తి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

అదేవిధంగా, క్షేత్రస్థాయిలో మహిళల సౌకర్యార్థం రూ.10 లక్షల వ్యయంతో షెడ్స్ నిర్మించుకునే అవకాశం ఉందని, వీటి కోసం కూడా త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు.

**ప్రత్యేక అవసరాల పిల్లలకు చేయూత..**

దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 50 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపొందించిన 342 ప్రత్యేక పరికరాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరికరాలను ప్రత్యేకంగా 'అలింకో' కంపెనీ ద్వారా నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ కోరారు. అనంతరం ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ మారకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సమాజంలో యువతను, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించి వేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగాపనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్లు, షీ టీమ్స్, మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు మరింత పటిష్టంగా పనిచేస్తూ బాధితులకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల నివారణ, మహిళా భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. పోలీస్ శాఖ తరపున క్షేత్రస్థాయిలో చేపడుతున్న వివిధ సేవా, రక్షణ కార్యక్రమాలను ఎస్పీ నరసింహ కలెక్టర్‌కు వివరించారు కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మరణించిన ఇద్దరు ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సిపిఓ కిషన్, డి ఎస్ సి డి ఓ దయానందరాణి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, సర్పంచులు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 ( విజన్ ఆంధ్ర):శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశం ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధ్యక్షతన నిర్వహించగా లిముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష హాజరయ్యారు,

ఈ కార్యక్రమాన్ని లితెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ... ఆలపించి, ముఖ్యమంత్రి గారి సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారుసభా ప్రాంగణం లో రెండు పడకల గదుల నిర్మాణం, ఆయిల్ పామ్, వ్యవసాయ, పరిశ్రమలు వైద్య ఆరోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాల, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం పై చర్చ ప్రస్తుతం అలాగే నూతన పథకాలు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విధానంపై సమావేశం కొనసాగిందిఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్లి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన మెరుగైన పాలనను ప్రజా అభిప్రాయానికి ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సామాజిక న్యాయ ఆర్థిక సాధికారిక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరుగుతుందన్నారు,ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తులు డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సిద్ధంగా ఉ న్నామన్నారు, రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఐదవ స్థానంలో జిల్లా ఉందని, ఇంటర్మీడియట్ , వృత్తివిద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతామని అన్నారు, స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు జిల్లా ప్రణాళిక ప్రకారం సర్వే కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఇవ్వాలని కోరారు, ఎస్ఐఆర్ మ్యాపింగ్లో వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని, ఇతర వాణిజ్య పంటలు



పామ్ ఆయిల్, తప్పు దినుసులు, సేంద్రీయ వ్యవసాయం, ఎరువులు, సెరికల్చర్, హార్టికల్చర్, పంటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు సాగాలన్నారు, యూరియా అధిక వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి రైతులకు నష్టం కలుగుతుందని, నానో యూరియా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు, జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని స్పెషల్ టీంలలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బానిసలు కాకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, మత్తు పదార్థాల అమ్మకం నిలువలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా స్పెషల్ టీం నిరంతరం నిఘా పెట్టడం జరిగిందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని, తద్వారా కుటుంబ పోషణ బాధ్యతలు చూసుకోవడం జరుగుతుందని అన్నారు అందుకే ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని తెలిపారు, జిల్లాలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జిల్లాలో సుమారు 6వేల మంది నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఉపాధి కల్పన అధికారి దగ్గర నమోదు చేసుకున్నట్లు తెలిపారు, పదవ తరగతి పూర్తి అయిన వెంటనే వృత్తి విద్యా శిక్షణ తరగతులలో చేరి ఉపాధి పొందాలని తెలిపారు, లిడిఆర్డిఏ ఆధ్వర్యంలోని 562 కోట్ల 11 లక్షలు 6వేల931 మంది, మెప్మా 97 కోట్లు 33 లక్షల 48వేలు 609 సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందిరైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పథకం, కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాలకు, వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ, రేషన్ కార్డు, తదితర ఆరు గ్యారెంటీలకు పథకాల అమలుతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం ( ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు) , ఇందిరమ్మ కుటుంబాలకు జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు పొడిగింపు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, పంటల వైద్యుయకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం అమలు చేస్తున్న పథకాలపై అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, ఏప్రిల్ 6 నుండి 11 వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళలు బాలికలు ఆరోగ్య విషయంలో అవగాహన కార్యక్రమాలు,ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ కార్యక్రమాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు మత్తు పదార్థాలను నివారణ, బాల్యవివాహాల నిర్మూలించుటకు అవగాహన కార్యక్రమాలు, మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమ వారోత్సవాలు మే 11 నుండి 16 వరకు విద్య వారోత్సవాలు, ఘనంగా నిర్వహించడం జరిగిందని,మే 18 నుండి 23 వరకు యువత క్రీడోత్సవం కొనసాగుతుందని, మే 25 నుండి 30 వరకు మహిళలందరికీ స్వయం సహాయక బృందాల సభ్యులకు పొదుపు చర్యలు తదితర అంశాలపై అవగాహన, జూన్ 1 నుండి 12 వరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో తీసుకోవలసిన చర్యలు నర్సరీలు పెంచడం, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణ విజయవంతనికి ఇప్పటికే జిల్లా అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగించి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు, మహబూబాబాద్ జిల్లా అన్ని పారామీటర్లలో ముందంజలో ఉందని మరింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కలెక్టర్ కోరారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ యూ మండలంలో నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు

## 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం ఇద్దరు నిందితులపై కేసు నమోదు



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.మే 22.విజన్ ఆంధ్రకొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు.శుక్రవారం సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి మొత్తం 68 కిలోల (152 ప్యాకెట్ల) పత్తి విత్తనాలు లభించాయి. ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 450 గ్రాముల చొప్పున విత్తనాలు ఉండగా, వాటిపై ప్రభుత్వ ఆమోదిత వివరాలు, క్యూ ఆర్ కోడ్, హాలోగ్రామ్, లాట్ నెంబర్ వంటి గుర్తింపులు లేకపోవడం గమనించారు.దీంతో వెంటనే వ్యవసాయ శాఖ అధికారి ఆనందరావుకు సమాచారం అందించగా, ఆయన పరిశీలించి వాటిని నకిలీ పత్తి విత్తనాలుగా నిర్ధారించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కేసుపై ఆసిఫాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా, గత రెండు నెలలుగా సిర్పూర్ మండల పరిధిలో సుమారు 6.75 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను లాభాపేక్షణతో రైతులకు సరఫరా చేయాలనీ తీసుకరాగా, నిందితుడుూా2 నైతం జంగు ఇంటి వద్ద మరో (1100 ప్యాకెట్స్) 4.90 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోగా, మొత్తం 5.45 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం పరుచుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ంతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అనుమతులు ఉన్న విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో గాని, డయల్ 100 ద్వారా గాని తెలియజేయాలని కోరారు.

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## 19 కేసులు నమోదు.. 45 వాహనాలు సీజ్
## ప్రత్యేక నిఘాతో అక్రమ తవ్వకాల అరికట్టింపు

రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 22 (విజన్ ఆంధ్ర):జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు అక్రమ మట్టి రవాణాకు సంబంధించి మొత్తం 19 కేసులు నమోదు చేసి 45 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వీటిలో 27 ట్రాక్టర్లు, 11 టిప్పర్లు, 7 జేసీబీలు ఉన్నాయని పేర్కొన్నారు.అక్రమ మట్టి రవాణాపై పోలీసులు నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు, రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం లేదా తరలించాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అక్రమంగా మట్టి తవ్వకాలు, రవాణా, నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.గత వారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో నమోదైన కేసులు:తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్



పరిధిలో ఒక కేసు నమోదు చేసి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు.వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 4 ట్రాక్టర్లు, ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నారు.రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 టిప్పర్లు, 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# వంతెనల నిర్మాణం కోసం రోడ్డుపైనే అల్పాహారం

## ఎన్గల్ గ్రామంలో పుప్పాల మోహన్ వినూత్న నిరసన

చందుర్తి రాజన్న సిరిసిల్ల, మే 22 (విజన్ ఆంధ్ర):చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో వంతెనల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాగొంతుక పుప్పాల మోహన్ వినూత్న నిరసన చేపట్టారు. గ్రామంలోని పెద్దమ్మ, ఎల్లమ్మ ఆలయాల వద్ద నిర్మాణంలో ఉన్న వంతెనలు పూర్తి కాకపోవడంతో ఆయన గ్రామస్తులతో కలిసి రోడ్డుపైనే అల్పాహారం చేస్తూ నిరసన తెలిపారు.గత మూడు నెలలుగా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదని మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వంతెనలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే జోక్యం చేసుకుని వంతెనల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని పుప్పాల మోహన్ స్పష్టం చేశారు.

# ఆర్‌టీఐ చట్టాన్ని అపహాస్యం చేసిన అధికారులు

## -ప్రజల డబ్బు ఖర్చులపై ప్రశ్నిస్తే "ఆడిట్‌లో ఇచ్చాము" అంటూ తప్పించుకునే యత్నం
## -పూర్తివివరాలుఇవ్వకుండానిర్లక్ష్య
## రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన ఆర్‌టీఐ కార్యకర్త నిరంజన్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, విజన్ ఆంధ్ర, మే 22 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని టీజీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలో జరిగిన ఆదాయం, ఖర్చుల వివరాలపై ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరగా సంబంధిత అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అసంపూర్ణ సమాధానాలు ఇచ్చిన ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రజల పన్నుల డబ్బుతో నిర్వహిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరిగిన ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలు, బిల్లులు, వౌచర్లు, లెడ్జర్లు, రికార్డులు ఇవ్వాలని ఆర్‌టీఐ కార్యకర్త బి.నిరంజన్ దరఖాస్తు చేశారు. అయితే సంబంధిత ప్రజా సమాచార అధికారి ( బెజ్జంకి టీజీ మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ) మాత్రం పూర్తి పత్రాలు ఇవ్వకుండా కేవలం కొన్ని సంఖ్యలు, లెక్కలు మాత్రమే తెలుపుతూ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.దీనిపై ఫస్ట్ అప్పీల్ దాఖలు చేయగా కూడా అధికారులు అసలు రికార్డులు అందించకుండా "రికార్డులు ఆడిట్‌లో ఇచ్చాము", "ఆఫీసులో ఉన్నాయి" అంటూ నిర్లక్ష్యంగా తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్ టి ఐ చట్టం ప్రకారం సమాచారం ఆడిట్‌లో ఉన్నా సంబంధిత శాఖ దాని ధృవీకృత కాపీలు ఇవ్వాల్సిన బాధ్యత ఉండగా,అధికారులు మాత్రం చట్టాన్ని నిర్లక్ష్యం చేసినట్లు ఆర్‌టీఐ నిపుణులుపేర్కొంటున్నారు.ఆర్‌టీఐ కార్యకర్త విజన్ ఆంధ్ర ప్రతినిధితో బి.నిరంజన్మాట్లాడుతూ "ప్రజల డబ్బుతో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ సమాచారం అడిగితే అధికారులు తప్పించుకునే ధోరణి అవలంబిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదుడ ఆర్‌టీఐ చట్టాన్ని బహిరంగంగా అపహాస్యం చేయడమే" అని తీవ్రంగా మండిపడ్డారు. "ఖర్చుల వివరాలు నిజాయితీగా ఉంటే బిల్లులు, వౌచర్లు ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారు? ఆడిట్‌లో ఉందని చెప్పడం చట్టబద్ధమైన కారణం కాదు" అని ప్రశ్నించారు.ఈ వ్యవహారంపై పూర్తి సమాచారం అందించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులపై =ు× చట్టం సెక్షన్ 20 కింద చర్యలు తీసుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజాసంఘాల నాయకులు స్పందిస్తూ..."ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఆర్‌టీఐ చట్టాన్నే అధికారులు బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. సమాచారం ఇవ్వకుండా ప్రజలను తిప్పడం దారుణం. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ఆర్‌టీఐపై నమ్మకం తగ్గిపోతుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా,జవాబుదారితనంగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులే ఇలా ఆర్టిఐ ని అపహాస్యం పాలు చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ప్రజలు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు

## ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన లంబాడ ప్రజాప్రతినిధులు.



లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి.సీఎంను కలిసిన ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ .

# నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం
## మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

### రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలి
### ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలి

అందోల్ /మెదక్ మే 22 (విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండల పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు,కేసు ఫైళ్లు, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని,దర్యాప్తు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని తెలిపారు.స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక



దృష్టి పెట్టాలని, గ్రామాల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వాణిజ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి , సందీప్ రెడ్డి, ఏఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ' పట్నం ' నియోజకవర్గ ప్రగతికి బంగారు బాటలు
## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 22 (విజన్ ఆంధ్ర) : ప్రజాప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. పెద్ద అంబర్పేట్ డివిజన్ లో రూ.2.96 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు విన్నవించిన పలుసమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. రెండేళ్ల కాలంలోనే కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి తెప్పించి, నియోజకవర్గం రూపురేఖలు మార్చివేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా నిధులు కేటాయిస్తున్నామని, ప్రజాప్రతినిధులంతా ప్రగతిక్రతువులో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి నిరోధకులు చేసే విమర్శలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన ప్రజలకు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజవవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేసినట్లు వివరించారు. అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండుగుల రాజు, కాంగ్రెస్ నాయకులు వద్దేపల్లి విజేందర్ రెడ్డి, పసుల రాజేందర్, సిద్దెంకి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వదిలిస్తాం
## ఢీ అడిక్షన్ సెంటర్ ను సందర్శించిన డీసీపీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22,(విజన్ ఆంధ్ర)యువత గంజాయి సేవించి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.శుక్రవారం మాంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో డి అడిక్షన్ సెంటర్ ను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గంజాయి వ్యాసనపరులతో మాట్లాడి, కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిదంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది తో మాట్లాడి వారికి ఇస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసు కున్నారు.అనంతరం డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలు తలేత్తుతాయని, గంజాయి కి అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ముఖ్యంగా యువత గంజాయి వ్యసనానికి అలవాటు పడి, తల్లి తండ్రులను మనో వేదనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలో గంజాయి రవాణా చేసిన, అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ ప్రకాష్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్ ఎం వో అడ్మిన్ వైద్యులు శ్రీమన్నారాయణ, మానసిక వైద్య నిపుణులు వైద్యులు రామ్ నాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి రైల్వే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### ఎంఎంటీఎస్ కారణంగా ఇండ్లు కోల్పోయిన బాధితులను తక్షణమే ఆదుకోవాలి
### దక్షిణ మధ్య రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేసిన అందజేసిన ఎంపీ చామల

విజన్ ఆంధ్ర(22)హైదరాబాద్భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు దీర్ఘకాలిక రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరినట్లు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం కార్యదర్శి, డీజీఎం శ్రీనివాస్ మల్లాదిని కలిసి వినతి పత్రాలను అంద జేశానని, భువనగిరి రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులను మెరుగు పరచాలని, ప్రతి రోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, భక్తులు ఈస్టేషన్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో తాగునీరు, వేచిచోట్ల సౌకర్యాలు, పరిశుభ్రత, పార్కింగ్ వంటి సదు పాయాలను అత్య వసరంగా కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ, నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ మేరకు పలు కీలక ఎక్స్‌ప్రెస్ రైళ్లకు భువనగిరి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ మంజూరు చేయాలని కోరారు, పద్మావతి ఎక్స్‌ప్రెస్ (12764),కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11020), శాతవాహన ఎక్స్‌ప్రెస్(12714), భద్రాచలం మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (12745), తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (12723) రైళ్లకు స్టాపేజ్ కల్పిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు, సికింద్రాబాద్ బీబీనగర్ నుండి యాదగిరి గుట్ట వరకు పొడిగించిన ఎంఎంటీఎస్ రైలు మార్గం కారణంగా ఇండ్లు కోల్పోయిన సుమారు 70మంది బాధితులకు తక్షణమే పూర్తి స్థాయిలో






న్యాయం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, వంగపల్లి యాదగిరిగుట్ట మధ్య రైల్వే అండర్ పాస్ లేకపోవడం వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగు తున్నాయని, ప్రజల రాకపోకలకు అనుకూలంగా ఇక్కడ టూవే అండర్‌పాస్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని మంజూరు చేయాలని కోరారు, ఈ వినతులపై డీజీఎం, జీఎం సెక్రటరీ శ్రీనివాస్ మల్లాది సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు, భువనగిరి నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత ప్రాతి పదికన త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు

# రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రికి సాదర వీడ్కోలు

కడప,మే 22 (విజన్ ఆంధ్ర)వైయస్సార్ కడప జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకొని రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ శుక్రవారం రాత్రి 7.10 గంటలకు కడప విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరగా సాదర వీడ్కోలు లభించింది. జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్. సవిత,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవిరెడ్డి,ప్రొద్దుటూరు,కమలా పురం శాసన సభ్యులు వరద రాజుల రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,భూపేష్ రెడ్డి,రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, ఆర్ డి ఓ మురళీ తదితరులు సాదర వీడ్కోలు పలికారు.

# 'వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రగతి ప్రణాళిక దోహదం'
### - మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా ప్రగతి ప్రణాళిక' ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం ద్వారా రైతులకు మెరుగైన సదుపాయాలు అందించవచ్చున్నారు. ముఖ్యంగా గ్రామీణ రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వ్యవసాయ అనుబంధ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు.. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం

### -ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయి
### -రెండేళ్లలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు తీసింది
### -శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విఫ్, డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





రంగారెడ్డి ప్రతినిధి, మే 22 (విజన్ ఆంధ్ర ) : ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం నిలుస్తుందని, ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించి, ప్రజలతో కలిసి బీపీ చెక్ చేసుకున్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర గీతాన్ని అలపనతో ప్రారంభించి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రెండేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసాయని అన్నారు. పది కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలో 2 లక్షల 97000 మంది రైతులకు 722 కోట్ల రైతు భరోసా అందించడం జరిగిందని, రైతు బీమా పథకం కింద జిల్లాలో 735 మంది రైతు కుటుంబాలకు 367 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున పట్టణ ప్రాంతాలను మినహాయిస్తే జిల్లాలో 16,0 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వీటికి 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు లక్షల 52000 మంది లబ్ధి చేకూరేలా లక్ష ఆరువేల కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,91,000 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందిస్తున్నామని 293 వేల మంది పేద మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. జిల్లాలో మహిళల ఉచిత ప్రయాణంలో భాగంగా 203 కోట్ల టికెట్లను మహిళలకు అందించి ఉచిత ప్రయాణాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం 977 కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీపై లేనిపోని ఆరోపణలు తగవని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రపంచం పటంలో ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం ఉంటుందని అన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాలు ముందుకు తీసుకుపోతుందని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ప్రయోజనం ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా జిల్లాలోని అన్నీ శాఖలు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు అందరూ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అట్టి ప్రయోజనలు ప్రజలుకు చేరువయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, జిల్లా అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన తహసిల్దార్ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్

బద్వేలు, మే 21 (విజన్ ఆంధ్ర) బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ అనారోగ్యంతో కడప హాస్పిటల్ లో చికిత్స కొరకు చేర్పించినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది అక్కడ వైద్యం తీసుకుంటుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారని తెలిసింది ఈ విషయం తెలిసిన బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ చంద్రమోహన్ తన కార్యాలయ ఏవో ఉదయభారతి మరియు గోపవరం తహసిల్దార్ జీవన్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బందితో కలిసి తహసిల్దార్ లక్ష్మీనారాయణ నివాస గృహం దగ్గరకు వెళ్లి భౌతికకాయాన్ని పరిశీలించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు అనంతరం వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందువలన ప్రయోజనాలు తొందరగా అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో బి. మఠం తహసిల్దార్ కే కార్తీక్, ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో పాటు బ్రహ్మంగారిమఠం రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అణగారిన వర్గాలను మేలుకొల్పిన వైతాళికుడు సామాజిక సంస్కర్త,మాదరి భాగ్య రెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం
### - అదనపు జిల్లా కలెక్టర్ రాజేశ్వర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన ఆది హిందు సోషల్ సర్వీస్ లీగ్ వ్యవస్థాపకులు మదరి భాగ్య రెడ్డి వర్మ 138వ జయంతిలి సందర్భంగా మహనీయుడికి ఘనంగా నివాళు లర్పించారు.1888మే 22 హైదరాబాద్ భాగ్యనగరంలో అత్యంత పేద కుటుంబంలో. మాదరి చర్మకర వృత్తి చెందినవారు,అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల విముక్తి, విద్యా ప్రాచుర్యం కోసం వారు చేసిన పోరాటాలు. జోగిని వ్యవస్థ రూపకల్పన.మద్యపానం పై వారి సేవలు మరవలేనిది... మనందరం వారి ఆశయాలను వారి సన్మార్గంలో సేవలన్సందించాలని అలాగే అందవిశ్వసం, అంటరానితనం కులనిర్మాణం.తో పాటు జోగిని, దేవదాసి వ్యవస్థ.. వ్యతిరేక పోరాటం, జ్ఞానం లేని జాతి బానిసగా మిగిలిపోతుందని విద్య ఉద్యమాన్ని నిర్మించారు, సామాజిక సేవా కార్యక్రమాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని. భారత దేశ సామాజిక చరిత్ర లో అనుగారిన విముక్తి కోసం పోరాడి ప్రసిద్ధి చెందిన వారిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహాత్మా పూలె, పెరియార్ రామస్వామి , సరసన చేరారు... వారిని ఆదర్శంగా తీసుకోని వారి సన్మార్గములో నడువాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ సేవలు వారి కృషి ని అభినందిస్తూ వారికీ దళిత సంఘాల పక్షాన ఘనంగా సన్మానిచ్చారుఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ , డిఆర్ఓ స్రవంతి , ఏవో వర్ణ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ , మాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రమేష్ , మేకల మల్లన్న, స్వామి , మోచి సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలశంకర్ కృష్ణ , అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అల్లూరి భూమ్మన్న , జనరల్ సెక్రటరీ నిమ్మల ప్రశాంత్ ,పూసం రాఘవేంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్, దర్శనాల నగేష్, లోక్రి మనోహర్ సిందరే మహేందర్ మరియు పలు షెడ్యూల్ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి మరియు దళిత బహుజన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## ఎసిబి కి చిక్కిన విద్యుత్ శాఖ ఎడిఈ రమణా రెడ్డి.



నర్సాపూర్, మే 22:(విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా నర్సాపూర్ విద్యుత్ శాఖ ఎడిఈ రమణా రెడ్డి శుక్రవారంనాడు ఓ కాంట్రాక్టర్ నుంచి 25 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. విద్యుత్ శాఖ లో పనులు చేసిన కాంట్రాక్టర్ కు రావాల్సిన 3 లక్షల 13 వేల బిల్లుల చెల్లింపులకు సంబంధించి ప్రతిపాదనలు పంపే నిమిత్తం సదరు కాంట్రాక్టర్ నుంచి 30 వేల రూపాయలు లంచం కింద డిమాండ్ చేయగా, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో బిల్లులు ఉండటంతో పాటు లంచం అడగటంపై కాంట్రాకర్ ఎసిబి అధికారులను సంప్రదించారు. ఈ మేరకు శుక్రవారంనాడు ఉదయం సదరు కాంట్రాక్టర్ నుంచి ఏడిఈ రమణారెడ్డి తన కార్యాలయంలో 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా, ఏసిబి డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఎసిబి సుదర్శన్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ఇందుకు ఒక పతకం ప్రకారం పట్టుకోవడం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆయన తో పాటు ఏసిబి అధికారులు వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఎంఈఎస్ కాలనీలో రూ 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అల్వాల్, మే 22,( విజన్ ఆంధ్ర): ఎంఈఎస్ కాలనీలో రూ 40 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను మచ్చబొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..., ఇక్కడ ఈ పనులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,గతంలో స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత 3 నెలల క్రితమే యుజిడి లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కాలనీ వాసులకు ఇచ్చిన హామీ మేరకు భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి, ఇప్పుడు రహదారి పనులు ప్రారంభించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎస్ కాలనీ ఆర్ డబ్ల్యూఏ సభ్యులు చంద్ర శేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రవి, యాకయ్య, సుబ్బారావు, శ్రీనివాస్, కాశీనాథ్, వికాస్, చందు, వివేకానంద్, శ్రీధర్, ప్రతాప్, మధు, సుజాత, శ్వేత, దివ్య, భాను, కావ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డురెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవా, బబ్లు, ప్రసాద్, రాజేందర్ యాదవ్, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, వెంకట్, వెంకటేష్ గౌడ్, నరేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం పనులకు టెండర్లు

- రెండు ప్రధాన విభాగాలకు తొమ్మిది సంస్థల పోటాపోటీగా బిడ్లు
- 180 రోజుల్లో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక
- ప్రాథమిక పనులు, భూసార పరీక్షలతో వేగవంతమైన ఏర్పాట్లు
- ఏపిఐ అధికారుల పర్యటన తర్వాత వేగం పుంజుకున్న ప్రక్రియ



వరంగల్ జిల్లా ప్రతినిధి మే22(విజన్ ఆంధ్ర); ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ, వరంగల్ మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనుల్లో కీలక అడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇటీవల ఇక్కడ పర్యటించిన అనంతరం అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. విమానాశ్రయ ప్రాంగణంలో చేపట్టాల్సిన ప్రాథమిక పనులు, భూసార పరీక్షలు మరియు పర్యావరణ అనుమతుల కోసం అధికారులు ఆహ్వానించిన టెండర్ల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. మంగళవారం సాయంత్రం 4 గంటలతో గడువు ముగియగా, మొత్తం 9 సంస్థలు ఈ టెండర్లలో పాల్గొన్నాయి.

పోటాపోటీగా బిడ్లు

మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిలో భాగంగా ప్రధానంగా రెండు విభాగాలకు టెండర్లు పిలవగా, ఆయా సంస్థల నుంచి విశేష స్పందన లభించింది. విమానాశ్రయంలో రన్వే, ఇతర నిర్మాణాల కోసం నిర్వహించాల్సిన భూసార పరీక్షల కోసం 4 సంస్థలు టెండర్లు దాఖలు చేశాయి. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన పర్యావరణ అనుమతుల కోసం కన్సల్టెన్సీ సేవలకు 5 సంస్థలు బిడ్లు వేశాయి.

ప్రస్తుతం ఈ 9 టెండర్లు స్క్రూటినీ (పరిశీలన) దశలో ఉన్నట్లు టెక్నికల్ వింగ్ పోర్టల్ ద్వారా వెల్లడైంది.

క్షేత్రస్థాయిలో చేపట్టబోయే పనులు

టెండర్ల ప్రక్రియ ఫైనల్ అయిన వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా భూ నిర్వాసితుల నుండి సేకరించిన రన్వే స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఎయిర్‌పోర్ట్ అథారిటీ బోర్డులను ఉంచనున్నారు. అలాగే, విమానాశ్రయ ప్రాంగణంలో ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, అనవసరపు చెట్లను పూర్తిగా తొలగించి, ప్రాంగణాన్ని శుభ్రం చేయనున్నారు. ఆ తర్వాత ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలతలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ టెండర్లను దక్కించుకునే కాంట్రాక్టర్ లేదా కన్సల్టెన్సీ సంస్థలు నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆరు నెలల (180 రోజులు) వ్యవధిలో పర్యావరణ అనుమతులు సాధించడంతో పాటు, భూసార పరీక్షల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. టెండర్లు త్వరలోనే ఫైనల్ కానుండటంతో మామునూరు విమానాశ్రయ కల సాకారం దిశగా వరంగల్ వాసుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

# ప్రజాపాలనకు నిజమైన అర్థం అర్జీల సత్వర పరిష్కారమే

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వనపర్తి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
- వనపర్తి కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం







వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 22 (విజన్ ఆంధ్ర) : దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వేగంగా పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం లో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేసారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు తోడుగా అదనంగా మరిన్ని పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించి, వీటికి ప్రధానంగా నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజల అర్జీలను, దరఖాస్తులను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వాటిని వేగంగా పరిష్కరించాలని తెలిపారు. ఎటువంటి సమస్య లేకుండా భూభారతి కి సంబంధించి రైతుల నుంచి వచ్చే అర్జీలను శరవేగంగా పరిష్కరించాలని సూచించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు పరిమితులకు లోబడి ఇండ్లను నిర్మించుకోవాలని, పరిమితికి మించి ఇండ్ల నిర్మాణం చేసుకోవడం ద్వారా తిరిగి అప్పులపాలయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు పర్యవేక్షణ సాగించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ప్రతి వ్యక్తికి సరైన సమాచారం అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో 65 ఏళ్లలో కేవలం రాష్ట్ర అప్పు రూ. 65 వేల కోట్లు ఉంటే, గత ప్రభుత్వం పది ఏళ్లలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. యువత పక్కదారి పట్టకుండా, డ్రగ్స్ వైపు మల్లకుండా క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడంలో బాగా పనిచేస్తున్న అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సంతకం మహిళా శక్తి పథకంపై చేశారని తెలిపారు. తద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలు మహిళా శక్తి పథకం కోసం మహిళల ప్రయాణం కోసం ఖర్చుపెట్టిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటును గృహ జ్యోతి పథకం కింద ప్రభుత్వం పేదలకు అందించి పేదలకు కరెంటు కష్టాలు తీర్చిందని తెలిపారు. అదేవిధంగా గత పది సంవత్సరాలలో ఎన్నడూ ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, రేవంతన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వనపర్తి జిల్లాలో 73 వేల కొత్త రేషన్ కార్డులను అందించామని తెలిపారు. రైతు భరోసా పెట్టుబడి సాయం కింద గతంలో ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తే, ఇప్పుడు దాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 15 బస్సులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాటు బాధ్యతలు మహిళలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పూరి కూడా లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, తద్వారా పేదల సొంతయింటి కల నెరవేరుస్తోందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు లక్ష ఇండ్ల గృహ నిర్మాణాలతో చరిత్ర సృష్టించబోతున్నామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ పరిధిలో రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి లో 70 కోట్ల రూపాయలతో అందరికీ మంచినీటి సౌకర్యం అందించేందుకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. 47 కోట్ల రూపాయలతో వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాలల భవన నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సరికొత్త వనపర్తి జిల్లా హాస్పిటల్ నిర్మాణం కొరకు 203 కోట్ల రూపాయలతో పనులు శరవేగంగా ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. అదేవిధంగా యూనియన్ బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో వనపర్తి జిల్లా ఆసుపత్రిలో రెండున్నర కోట్ల రూపాయలతో సిటీ స్కాన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ఎల్పిజి కనెక్షన్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం విస్తృతంగా చర్యలు చేపట్టిందని, రైతు భరోసా, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు రుణ మాఫీ పథకం ద్వారా 61,687 మంది రైతులకు రూ.491 కోట్ల లబ్ది చేకూర్చడం జరిగింది అన్నారు. రైతు భరోసా కింద 1,83,839 మంది రైతులకు రూ. 140 కోట్ల పెట్టుబడి సాయం అందించమన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 50,585 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించి వారి ఖాతాల్లో నగదు వేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 1,82,262 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 73,214 కార్డులు ప్రజా ప్రభుత్వం లో కొత్తగా జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 84,830 లబ్ధిదారులకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించి కరెంటు బిల్లుల భారం తగ్గించిందాన్నారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 6,094 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతం ఇంటి కల నెరవేర్చమన్నారు. జిల్లాలో మొత్తం 8,258 స్వయం సహాయక సంఘాలకు రూ.28 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలకు 97,076 ఏక రూప చీరలు, 70,516 మందికి చేయూత పెన్షన్ లు అందించడం జరిగిందన్నారు. విద్యాశాఖ పై ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వం గతేడాదితో పోలిస్తే పదో తరగతి ఫలితాల్లో మెరుగైన స్థానాన్ని సాధించిందని తెలిపారు. 97% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా బాల భరోసా కార్యక్రమం కింద జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో 16 మంది చిన్నారులకు వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం వనపర్తి, చిన్నంబావి మండలాలకు చెందిన మహిళా సమాఖ్యలకు ఇందిరా మహిళా శక్తి కింద బస్సులను అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు పచ్చిరొట్ట, జీలుగా విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్, ఫోటో ప్రదర్శనల్ని ముఖ్య అతిథులు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయం ఛైర్మెన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, పెబ్బేరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మునిసిపల్ ఛైర్పర్సన్ అరుణ, ఆత్మకూరు మునిసిపల్ ఛైర్పర్సన్ నాగమణి, అమరచింత మునిసిపల్ ఛైర్పర్సన్ సువర్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరేలా పథకాల అమలు
- సిరిసిల్లలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్










రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 22 (విజన్ ఆంధ్ర): ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో జిల్లాస్థాయి సభను జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, తెలంగాణ గీతాన్ని వినిపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రసారం చేశారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను ప్రదర్శించగా, వివిధ శాఖల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, ఎంపీడీవోలకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత, వ్యవసాయ, ఉద్యానవన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ, మెప్మా తదితర శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి. సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం ప్రత్యేకతను వివరించారు. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఉత్పత్తి ఆర్డర్ ఇవ్వడం ద్వారా వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తోందన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లాలో భారీ స్థాయిలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను రూ.200 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. ప్రజలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు, జిందం కళ, వైస్ చైర్మన్లు నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆర్డీవోలు, డీఎస్పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి 138వ జయంతి వేడుకలు





వరంగల్ జిల్లా ప్రతినిధి మే22(విజన్ ఆంధ్ర); భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి ఉత్సవాలను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ భాగ్యలక్ష్మి, మండల పరశురాములు పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, బిరు మహేందర్ మొన్నే బాపూరావు కేదాసి మోహన్, ఎలందరు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.